ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

బుధవారం 29 జులై 2026 సంపుటి: 1 సంచిక: 42 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

మైనర్లు, నేరచరిత్ర లేని వారిని

## వదిలేయండి

నీట్ అరెస్టులపై సుప్రీం ఆదేశాలు

**విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం**



పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

**న్యూఢిల్లీ, జూలై 28 (సింగిడి):** 2



యువత ఆలోచనలను

## పట్టించుకోని ప్రధాని

2

**విద్యార్థులపై దమనకాండకు సమాధానం ఇవ్వండి**

**దాడి చేయమని ఎవరు ఆదేశించారో చెప్పండి**

**ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంక**



## 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

**స్థానిక అవసరాలకు తగినట్లు వీబీ జీ రామ్ జీలో పనులు చేర్చండి...**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

తెలంగాణకు ప్రధానమంత్రిఆవాస్ యోజన–గ్రామీణ్ కింద 11,56,915 ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాతపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు.

**- న్యూఢిల్లీ, జూలై 28 (సింగిడి)** 2

## రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డివర్ధంతిని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆయనచిత్రపటానికిపూల మాల వేసి నివాళులర్పించారు.

**న్యూఢిల్లీ, జూలై 28 (సింగిడి)** 2

## హైడ్రాను కొనసాగిస్తాం

ఎవరు అధికారిగా ఉండాలో మాకు స్పష్టత ఉంది

**కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోం**

**హైడ్రాపై కావాలనే తప్పుడు ప్రచారాలు**

**కావాలనే సోషల్ మీడియాతో దుష్ప్రచారాలు**

**ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,జూలై28 (సింగిడి):** హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జాకోర్లు మాత్రమే హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు.

2

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు



ప్రజలు స్వాగతిస్తుంటే..
వీళ్లు విమర్శిస్తున్నారు
నీట్‌పై కేంద్రం
నిర్లక్ష్య ధోరణి
మంత్రి శ్రీధర్ బాబు
వెల్లడి

# ఏంటి? యాంటీ పేపర్ లీక్

## లీకేజీలకు చట్టబద్ధమైన అడ్డుకట్ట

**అక్రమాలకు కఠిన శిక్షల నిబంధనలు**

**దర్యాప్తునకు నిర్దిష్ట కాలపరిమితి.. పారదర్శక పరీక్షలే ప్రధాన లక్ష్యం**

**ఒక్క చుక్క విషం కుండెడు పాలనైనా పాడుచేస్తుంది అన్నట్లు... కొందరి అక్రమాలు లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో వరుసగా వెలుగుచూసిన ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్‌ప్రాక్టీస్‌లు, సాంకేతిక మోసాలు పరీక్షా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశాయి. ఈ పరిస్థితుల్లో పరీక్షల పారదర్శకతను బలోపేతం చేయడం, లీకేజీలను అరికట్టడం, వ్యవస్థీకృత అక్రమాలను నియంత్రించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం, దానికి సంబంధించిన నిబంధనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.**

**- స్పెషల్ కరస్పాండెంట్ (సింగిడి)**



**ప్రధాన పరీక్షలకు రక్షణ**

ఈ చట్టం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రధాన పోటీ పరీక్షలను చేర్చారు. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఎన్‌టీఏ నిర్వహించే నీట్, జేఈఈ, సీయూఈటీ, యూజీసీ–నెట్, ఐబీపీఎస్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే పరీక్షలకు ఈ నిబంధనలు వర్తించేలా రూపొందించారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన ప్రమాణాలతో పరీక్షల నిర్వహణకు చట్టపరమైన రక్షణ కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.

**మోసాలకు అడ్డుకట్ట**

ప్రశ్నపత్రాల లీకేజీ, ఆన్సర్ కీలు అనధికారికంగా పొందడం, మాస్ కాపీయింగ్, ఒకరి బదులు మరొకరు పరీక్ష రాయడం, కంప్యూటర్ సర్వర్లను హ్యాక్ చేయడం, ఓఎంఆర్ షీట్లలో మార్పులు చేయడం, నకిలీ అడ్మిట్ కార్డులు, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా అభ్యర్థులను మోసగించడం వంటి మొత్తం 15 రకాల చర్యలను నేరాలుగా గుర్తించారు. పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రతి చర్యపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందించారు.

**కఠినమైన శిక్షలు**

పరీక్షల అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం కల్పించారు. వ్యవస్థీకృత ముఠాలకు 7 నుంచి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 కోటి నుంచి రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా కుమ్మక్కు నిర్ధారణైతే సంబంధిత సంస్థల నిర్వాహకులపై కూడా 5 నుంచి 10 సంవత్సరాల జైలు, రూ.5 కోట్ల వరకు జరిమానా, అదనంగా 8 సంవత్సరాల నిషేధం విధించే వెసులుబాటు కల్పించారు.

**దర్యాప్తునకు కాలపరిమితి**

పరీక్షల అక్రమాలకు సంబంధించిన కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దర్యాప్తు వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చారు. అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, కేసు నమోదైన 60 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం, అక్రమాల ద్వారా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కల్పించడం వంటి అంశాలను నిబంధనల్లో పొందుపరిచారు. వేగవంతమైన దర్యాప్తు ద్వారా నిందితులను త్వరగా చట్టం ముందు నిలబెట్టే లక్ష్యాన్ని నిర్దేశించారు.

**త్వరిత న్యాయ ప్రక్రియ**

పరీక్షల అక్రమాలకు సంబంధించిన కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, రోజువారీ విచారణ, నిర్దిష్ట గడువుల్లో తీర్పులు ఇవ్వడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అప్పీళ్ల ప్రక్రియను కూడా వేగవంతం చేసే విధంగా న్యాయపరమైన వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించారు.

**విద్యార్థుల భరోసే లక్ష్యం**

ఈ చట్టం ప్రధానంగా నిజాయితీగా పరీక్షలు రాసే అభ్యర్థులను లక్ష్యంగా చేసుకోలేదు. ప్రశ్నపత్రాల లీకేజీలు, సాంకేతిక మోసాలు, వ్యవస్థీకృత నేరాలు, అధికారుల కుమ్మక్కు వంటి అక్రమాలను అరికట్టడంపైనే దృష్టి కేంద్రీకరించింది. పరీక్షల్లో ప్రతిభే ప్రమాణం కావాలనే భావనకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

**అమలే అసలు ఫలితం**

పోటీ పరీక్షలు లక్షలాది మంది యువత భవిష్యత్తును నిర్ణయించే వ్యవస్థ. అలాంటి ప్రక్రియపై విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ప్రశ్నపత్రాల భద్రత, సాంకేతిక రక్షణ, పారదర్శక నిర్వహణ, సమర్థవంతమైన దర్యాప్తు, కఠిన చర్యలు అన్నీ సమానంగా అవసరం. ఈ చట్టంలోని నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నాయన్నది ఒక కోణమైతే... అవి ఎంత సమర్థంగా అమలవుతాయన్నదే అసలు పరీక్ష. ఆచరణలో సమర్థవంతమైన అమలు జరిగితేనే పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల విశ్వాసం మరింత బలోపేతం అవుతుంది.



**పరీక్షల సంస్కరణల బిల్లుకు** 2

## మద్దతు ఇస్తాం

గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే

**మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు**

**అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**న్యూఢిల్లీ, జూలై 28 (సింగిడి)**

## పేపర్ లీకులకు అడ్డుకట్ట

- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్
- లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా
- గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు
- లోక్ సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్



2

ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను

## కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



2

భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో

## రీ-సర్వే కీలక ఘట్టం

ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి

2

- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**హైదరాబాద్,జూలై28 (సింగిడి)**

సమావేశాల్లోనే సేఫ్టీ...

## చేతల్లో ఏదీ సిన్సియారిటీ?

క్షేత్రస్థాయిలో అమలుకాని రక్షణ ప్రమాణాలు





- లక్షల ఖర్చుతో లగ్జరీ హోటళ్లలో సమీక్షలు
- కార్మికుల మధ్య అవగాహన సమీక్షలేవి?
- గనుల్లో వరుస ప్రమాదాలు...
- కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళనలు

**గోదావరిఖని, జూలై 28 (సింగిడి):** సింగరేణిలో సేఫ్టీపై సమావేశాలు, సమీ క్షలు, ప్రసంగాలకు కొదవ లేకున్నా.. గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం పూర్తిస్థా యి భద్రత అందడం లేదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. వరుస ప్రమా దాలు చోటుచేసుకుంటున్నప్పటికీ, వాటి నివారణకు క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్య లు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల ప్రాణాలకు నేరుగా సంబంధం ఉన్న సేఫ్టీ అంశంపై గనుల వద్ద, పని ప్రదేశాల్లో అవగాహన ...మిగతా 2లో



భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర

## కలలకు రెక్కలు

**ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా ఏఎస్ఆర్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం**

**2,703 ఎకరాల విస్తీర్ణం, రూ.4,727 కోట్ల ప్రాజెక్టు.**

**3,800 మీటర్ల రన్‌వేతొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యం**

2

## ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ అరెస్ట్



అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు

2

సహచర ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ వద్ద అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**హైదరాబాద్, జూలై28 (సింగిడి)**

ప్రభాతనవ సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
29 జూలై 2026

# యువత ఆలోచనలను పట్టించుకోని ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూలై28 (సింగిడి):**

నీట్ ప్రశ్నపత్రం లీక, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనచేస్తున్న విద్యార్థులపై జరిగిన దమనకాండకు సమాధానం చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై దాడి చేయాలని ఎవరు ఆదేశించారని ఆమె సూటిగా ప్రశ్నించారు. వారిపై టీయర్ గ్యాస్ ఎందుకు ప్రయోగించారు.. అలాగే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటూ కేంద్రానికి ప్రియాంక గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. అలాగే ప్రభుత్వ తీరును గట్టిగా తూర్పారా బట్టారు. యాంటీ పేపర్ లీక బిల్లుపై మంగళవారం లోకసేభలో చర్చ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉందని అన్నారు. దేశ యువతను చూసి కేంద్రం భయపడుతోందని విమర్శించారు. విద్యావ్యవస్థను ఆర్ఎస్ఎస్ కబ్జా చేసిందని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఎవరు తీరుస్తారని కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. ఆ తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఉన్నారని పేర్కొన్నారు. ఆందోళన చేసిన విద్యార్థులు తీవ్రవాదులు కాదు కదా అంటూ కేంద్రంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం ఏమిటని కేంద్రాన్ని నిలదీశారు. ప్రశ్నపత్రాల లీకతోపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక ఘటనలకు కారణమైన మాఫియాను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పేపర్ల లీకలే వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ల లీకలతో వేల మంది విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిందని ప్రియాంక గాంధీ ఆందోళన చెందారు. 152 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని.. అయినా ఒక్కరిపైనా కూడా చర్యల్లేవని కాంగ్రెస్ ఎంపీ పెదవి విరిచారు. ప్రతి ఏటా బడ్జెట్లో విద్యాశాఖ కేటాయింపులను తగ్గిస్తున్నారని విమర్శించారు. పదవికి రాజీనామా చేసిన మంత్రికి ఘనస్వాగతం పలకడం.. సిగ్గుపడేలా ఉందని అన్నారు. దేశంలో యువత ఏం కోరుకుంటోందో అర్థం కావట్లేదని ప్రధాని మోదీకి ప్రియాంక గాంధీ చురకలంటిం చారు. మహిళలను అవమానించిన ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ కేటాయించారని ఆరోపించారు. దేశంలో పరీక్షా విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు. మార్చుకో వాల్సింది కెమెరా యాంగిల్స్ కాదంటూ మోదీకి సూచించారు. తన మనసులోని యాంగిల్స్‌ను మార్చుకోవాలని మోదీకి స్పష్టం చేశారు. తన సలహాదారులను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హితవు పలికారు.

## హైడ్రాను కొనసాగిస్తాం

గండిపేట,బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా పెద్దలా అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా పెద్దలదా అని వారిని నిలదీశారు. హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై సమీక్షిస్తామని చెప్పారు. కబ్జాకోరులు ఫేక పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటలు, నాలాలను కాపాడటమే హైడ్రా సిబ్బంది విధి. బతుకమ్మకుంటను కబ్జా చేస్తే రక్షించారు.. దానిపై కోర్టుకెళ్లారు. బతుకమ్మకుంటలో బీఆర్ఎస్ నేత 10 ఎకరాలు కబ్జా చేశాడు. కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆ నేత పూల వర్షం కురిపించాడు. కబ్జాదారులను కాపాడేందుకు డబ్బు ఖర్చు చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. హైడ్రాపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఒక అధికారిని ఎక్కడ నియమించాలనే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

**హైదరాబాద్,జూలై28 (సింగిడి):**

హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్–జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్–జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

**న్యూఢిల్లీ,జూలై28 (సింగిడి):**

ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినపడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినపడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ–సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ–సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ–సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ–సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ–సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు.



ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ–సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ–సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ–సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

# సమావేశాల్లోనే సేఫ్టీ...చేతల్లో ఏదీ సిన్సియారిటీ?

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమాలు నిర్వహించాల్సిన అధికారులు.. లగ్జరీ హోటళ్లలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ సమావేశాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సమావేశాల్లో చెప్పే భద్రతా పాఠాలు గనుల్లో అమలవుతున్నాయా? లేక కేవలం ప్రసంగాలకే పరిమితమవుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి సేఫ్టీ సమావేశాలు గనుల వద్దగానీ, కార్మికులు ఎక్కువగా హాజరయ్యే సింగరేణి గ్రౌండ్స్ వంటి ప్రదేశాల్లోగానీ నిర్వహిస్తే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రమాద సమయంలో ఎలా స్పందించాలి, భద్రతా పరికరాలను ఎలా వినియోగించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశాలపై ప్రత్యక్ష శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ప్రతి ప్రమాదం అనంతరం సమీక్షలు నిర్వహించడం, కారణాలను విశ్లేషించడం సాధారణ ప్రక్రియగా మారిందని.. అయితే ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలు మాత్రం స్పష్టంగా కనిపించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదానికి అవకాశం లేకుండా ముందే రక్షణ చర్యలు అమలు చేయడమే నిజమైన సేఫ్టీ అని పేర్కొంటున్నారు.




మరోవైపు కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం పోరాడుతున్నామని చెప్పుకునే కార్మిక సంఘాలు కూడా ఖరీదైన సమావేశాలు, వాటికి వెచ్చిస్తున్న నిధులపై ఎందుకు ప్రశ్నించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సమావేశాల కోసం ఖర్చు చేస్తున్న నిధులను నాణ్యమైన భద్రతా పరికరాల కొనుగోలు, కార్మికులకు ప్రత్యక్ష శిక్షణ, గనుల్లో రక్షణ వ్యవస్థల ఆధునీకరణ, ప్రమాద నివారణ చర్యల కోసం వినియోగిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్మికుల ప్రాణాల కంటే ఏ సమావేశమూ గొప్పది కాదని, సేఫ్టీ అనేది వేదికలపై ప్రసంగించే అంశం కాకుండా గనుల్లో ప్రతిరోజూ అమలు కావాల్సిన బాధ్యతని కార్మికులు స్పష్టం చేస్తున్నారు. సమావేశాల్లో భద్రత గురించి చెప్పడం కాదు.. గనుల్లో కార్మికుడు క్షేమంగా ఇంటికి చేరేలా చేయడమే అసలైన భద్రతా ప్రమాణమని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీకలుజరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోకసేభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోకసేభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న హైకోర్టు హైడ్రా అనేది 9 తలల విష సర్పం అని చెప్పింది.

# పేపర్ లీకులకు అడ్డుకట్ట

**న్యూఢిల్లీ, జూలై 28 (సింగిడి):**

భవిష్యత్‌లో పేపర్ లీకలు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక బిల్లుపై లోక్ సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీకలూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోకసేభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.



## 11.56 లక్షల ఇండ్లు కేటాయించండి

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కృషి భవన్ లో ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి మంగళవారంసమావేశమయ్యారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గతపదేళ్లుపేదలు సొంత ఇళ్లు నిర్మించుకోకపోవడంతో, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినసర్వేలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు సీఎం తెలిపారు. సాధ్యమైనంతత్వరగాతెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ల్‌నినోనేపథ్యంలోవికసిత్భారత్గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీ జీ రామ్ జీ) అదనపు పనులు చేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగు పర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపుపనులనుచట్టంలోచేర్చాలని సీఎం కోరారు.రైతులు తమ భూముల్లో కూరగాయలపందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సమీపంలో ఆకు కూరలు, కూరగాయలతోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులనువీబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకుకందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతోదెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలోచేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో90 రోజుల వరకు పనులు చేసే అవకాశం ఉండేదని సీఎం తెలిపారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. స్థానిక అవసరాలకుతగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను విబీ జీ రామ్ జీలోచేర్చాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేంనరేందర్ రెడ్డి, పోరిక బలరాం నాయక, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ ఉన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

**అమరావతి, జూలై 28 (సింగిడి):**

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో మైలురాయి ఆవిష్కృతం కానుంది. విజయనగరం జిల్లా భోగాపురంలో రూ.4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే నెల నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతోంది. ఆగస్టు ఒకటో తేదీన ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం వస్తున్నారు. విమానాశ్రయ ప్రారంభోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ ప్రాజెక్టు కీలకం కావడంతో ఈ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి కూటమి సర్కార్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను అంతర్జాతీయంగా అభివృద్ధి చెందిన నగరాల సరసన చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో అదే స్థాయి ప్రమాణాలతో భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమైంది. కేవలం విమాన ప్రయాణ కేంద్రంగానే కాకుండా.. పరిశ్రమలు, ఉపాధి, ఎగుమతులు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు కేంద్రబిందువుగా మారేలా అల్లూరి సీతారామ రాజు ఎయిర్ పోర్టుకు రూపకల్పన చేశారు. దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో భోగాపురం ఒకటి. నిర్మాణం ప్రారంభమైన కేవలం 31 నెలల్లోనే పనులు పూర్తి చేయడమే కాకుండా, మొదట నిర్ణయించిన గడువుకంటే దాదాపు ఐదు నెలల ముందే సిద్ధం చేశారు. ఉమ్మడి విశాఖపట్నంవిజయనగరంశ్రీకాకుళం జిల్లాల ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగ విస్తరణకు, పారిశ్రామిక పెట్టుబడులకు, ఎగుమతులకు, లాజిస్టిక్సకు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలక మౌలిక వసతిగా మారనుంది. జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా పీపీపీ విధానంలో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. మొత్తం 2,703.26 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమగ్ర ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. విమానాశ్రయం 2,203 ఎకరాలు, ఏవియేషన్ హబ్ 500 ఎకరాలు, ఏవియేషన్ యూనివర్సిటీ/ఎడ్యుసిటీ 136 ఎకరాలు కేటాయించారు. విమానాశ్రయ పరిధిలో ఎయిర్‌సైడ్ డెవలప్‌మెంట్, సిటీ సైడ్ కమర్షియల్ డెవలప్‌మెంట్, రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్, అప్రోచ్ రోడ్లు వంటి మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. 3,800 మీటర్ల పొడవైన రన్‌వే ఈ విమానాశ్రయానికి ప్రధాన ఆకర్షణ.



## మైనర్లు, నేరచరిత్ర లేని వారిని వదిలేయండి

18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షల్లో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

## రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

విద్యార్థి నాయకునిగాప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస వరకువిలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తనవిషయపరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లోతనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడుమహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

## ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ అరెస్ట్

అనంతరం అతడిని హైదరాబాద్ తరలించారు. శంకరపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు దర్యాప్తును ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ బదిలీ చేశారు. అకాడమీలో తనపై వేధింపులకు పాల్పడ్డాడని మహిళా ట్రైనీ ఐపీఎస్ ఇచ్చిన ఫిర్యాదుతో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఈ నెల 18న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగికంగా వేధించడంతో పాటు.. వ్యక్తిగత వీడియోలను తన భర్తకు పంపించి ఇబ్బందులకు గురి చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా నిందితుడు పేర్కొన్న రెండు చిరునామాల్లోనూ నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా పోలీసులకు అతడి ఆచూకీ లభించలేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు తాజాగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేసును పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

సింగిడి
Singidi
బుధవారం
29-7-2026



# ప్రమాదకరంగా ప్రధాన రహదారి

### ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పట్టించుకోని అధికారులు

**జవహర్ నగర్, జూలై 28 (సింగిడి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ పరిధిలోని యాప్రాల్ నుండి జవహర్ నగర్ కు వెళ్లే ప్రధాన రహదారి పై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహన దారులతోపాటు పెద్ద వాహన దారులు తరచూ ప్రమాదానికి లోనవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ కు వెళ్లే ముఖ్యమైన రహదారి కావడంతో నిత్యం ఈ రహదారి వెంబడి రద్దీ ఉంటుందని అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజు వేలాదిమంది ఈ రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని వాహనదారులు, జవహర్ నగర్ యాప్రాల్ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అధికారులు బీఎల్ఓలకు వేతనాలు, కనీస సదుపాయాలు కల్పించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, జూలై 28 (సింగిడి):** బిఎల్ఓ లు, ఎన్నికల ప్రక్రియలో భాగంగా అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి అవసరమైన వేతనాలు, ప్రోత్సాహంతో పాటు, సౌకర్యాలు అందే విధంగా కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్‌లోని వాణి నగర్ ప్రాంతంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, బీఎల్ఏ ల తో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, బీఎల్ఓలు



ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి తగిన వేతనాలు చెల్లించడంతో పాటు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని ఫోన్ ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కి, మల్కాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా కి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో నమోదు చేసుకోవాలి

### సుష్మాదామోదర్ కౌన్సిలర్

**కొడంగల్, జులై 28(సింగిడి):** ప్రతి ఓటరు ఎస్ఐఆర్ నమోదు చేసుకోవాలని కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ సుష్మాదామోదర్ అన్నారు. మంగళవారం ఆమె తన వార్డులోని 238,239 పోలింగ్ బూత్ లలో ఎస్ ఐ ఆర్ నమోదు వివరాలను బిఎల్ ఓ లను తెలుసుకున్నారు. ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని సూచించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనదని, ఇప్పటికీ ఎస్ఐఆర్ లో నమోదు చేసుకోలేని వారు ఆగష్టు 3వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, బూత్ లెవల్ ఏజెంట్ లు బూత్ అధికారుల ద్వారా వివరాలు సేకరించి, తప్పిపోయిన వారితో మాట్లాడి, వివరాలు నమోదు చేయించాలని, ఇంకా ఆరు రోజులు మాత్రమే సమయం మిగిలిందని, ఈ ఆరు రోజులు ప్రత్యేక దృష్టిసారించి, మిగిలిన ఓటర్ల వివరాలు నమోదు చేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎల్ ఓ లు మహేశ్వరి, ప్రభాకర్ పాల్గొన్నారు.



## వారాంతపు అంగడి రోజును మార్చొద్దు



**జిన్నారం, జులై 28 (సింగిడి):** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వారాంతపు అంగడి బుధవారంను మార్చొద్దంటూ వర్తక సంఘం సభ్యులు,మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజు కి మరియు కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ వారానికి ఒకసారి జరిగే అంగడి మార్చడం వలన మా వ్యాపారాలు దెబ్బతింటాయని అందరికీ సొంత భవనాలలో షాపులో లేనందున మేము అద్దెకు తీసుకున్న వారికి కిరాయిలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున ఇప్పటికే జిన్నారం మండలం నుండి గుమ్మడిదల మండలం విడిపోయి గ్రామాలలో అంగళ్ళు పెరిగిపోయి జిన్నారంలో వ్యాపారాలు బాగా నడవడం లేదని అంగడిని మార్చడం వల్ల మా వ్యాపారాలు పూర్తిగా నష్టపోతామని వ్యాపారస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ నరేందర్ రెడ్డి స్పందిస్తూ కొద్ది మార్పులతో అంగడిని కొనసాగిస్తామని మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు వెంకటేష్ గౌడ్ నిరంజన్ రెడ్డి ,మార్వాడి సురేందర్, నవీన్ రెడ్డి ,ఫణి భూషణ్ గుప్త,బాలగౌడ్ ,రాజ్ కుమార్, రాజు గౌడ్ ,మొబైల్ చిన్న, హరి సతీష్, శ్రవణ్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ ,బ్రహ్మేందర్ గౌడ్ ,నిఖిల్ పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో సర్వే ప్రక్రియ



**ఆమనగల్లు, జూలై 28(సింగిడి):** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు 190వ బూత్‌లో ప్రముఖ సంఘ సేవకులు, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న ఆధ్వర్యంలో సర్వే ప్రక్రియ నిర్వహించారు. బూత్ లెవల్ ఆఫీసర్ స్వాతి సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు జంతుక కిరణ్, చలిచీమల సతీష్, కోరే రవి, వస్పుల శ్రీరామ్, అనిల్, ఏకుల కార్తీక్, దార భరత్, గోరటి భరత్, లక్మల్ల శివ, లండం శివతో పాటు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెలాఖరు లోగా ఈ కేవైసీ పూర్తి చేయండి

**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 28 (సింగిడి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులు ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కమిషనర్ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ నమోదు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి హాజరై మాట్లాడుతూ ఈ కేవైసీ పురోగ వృద్ధిపై నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని ఇందులో భాగంగా జిల్లాలో మొత్తం 22, 60,451 మంది రేషన్ కార్డుదారులు ఉండగా ఇప్పటివరకు 17,07,731 మంది సభ్యులు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారని ఇంకా 5,52,720 మంది సభ్యులు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవలసి ఉందని తెలిపారు. ఈ విషయమై గతంలో కూడా పలుమార్లు రేషన్ కార్డుదారులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పించినప్పటికి ఇంకా కొంతమంది సభ్యులు ఈ కేవైసీ నమోదు చేయలేదని కావున ఈ కేవైసీ ఉన్న రేషన్ కేవైసీ పూర్తి చేయని 5,52,720 మంది రేషన్ కార్డు దారులు తమకు అందుబాటులో ఉన్న రేషన్ షాపును సందర్శించి ఎటువంటి జాప్యం లేకుండా ఈ కేవైసీ ప్రక్రియను ఈ నెల 31 తేదీలోగా పూర్తి చేసుకోవాల్సిందిగా కోరారు.

# మాతృ, శిశు మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, జూలై 28 (సింగిడి):** జిల్లాలో ప్రసవాల సందర్భంగా మాతృ, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చోటుచేసుకోకుండా అన్ని స్థాయిల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించడం ద్వారా మాతృ, శిశు మరణాలను పూర్తిగా నివారించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాతృ, శిశు మరణాల ఆడిట్‌తో పాటు జిల్లాలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం--1994 అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల నమోదైన ప్రతి మాతృ, శిశు మరణ ఘటనను కేసు వారీగా పరిశీలించారు. ఏ ఆసుపత్రిలో ఘటన చోటుచేసుకుంది, మరణానికి దారితీసిన కారణాలు ఏమిటి, వైద్య సేవలలో ఎక్కడైనా నిర్లక్ష్యం లేదా లోపాలు జరిగాయా అనే అంశాలపై సంబంధిత వైద్య సిబ్బంది నీ ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. వైద్య రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. గర్భిణులను గర్భధారణ ప్రారంభం నుంచే నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య పరీక్షలను సకాలంలో నిర్వహించాలని, హై రిస్క్ ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి తక్షణమే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. హై రిస్క్ గర్భిణులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణికి, ప్రతి నవజాత శిశువుకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లి--శిశువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సమర్థవంతమైన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో PC&PNDT చట్టం--1994ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు నిరంతర తనిఖీలు, పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎంసీహెచ్) డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఓటరును డిజిటలైజేషన్ చేయించాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**ఆమనగల్లు, జులై, 28(సింగిడి):** అర్హత కలిగిన ప్రతి ఓటరును డిజిటలైజేషన్ చేయించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి కొత్త గేట్ జంక్షన్ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ ముఖ్య నాయకులు,సూపర్ వైజర్, బిఎల్‌ఎల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని బూతులలో ప్రతి ఓటరును కలిసి బిఎల్ ఓలతో డిజిటలైజేషన్ చేపించాలని అర్హులైన ఓటర్లను అందరిని ఓటరు జాబితాలో చేర్పించేవిధంగా బిఎల్‌ఎ లు నాయకులు పని చేయాలనీ ఎమ్మెల్యే కోరారు. అర్హత కలిగిన వారి ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దని అయన అన్నారు. నేటికీ సర్ ఓటరు డిజిటైజేషన్ ప్రగతి నివేదిక ప్రకారం మన నియోజక వర్గంలో 271 బోతులల్లో సగం బూత్‌లు ఇప్పటికే 100% డిజిటైజేషన్ పూర్తి చెయగా, సగం బూత్‌లు



90%కు పైగా నమోదు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి శ్రమించిన ప్రతి కాంగ్రెస్ నాయకుడు, బిఎల్‌ఎ , బూత్ అధ్యక్షుడు, సూపర్వైజర్, గ్రామ, మండల, పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలను ముఖ్య నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. ఇంకా కొన్ని బూత్‌లలో పని పూర్తి కావాల్సి ఉందని,మన లక్ష్యం కేవలం 95% కాదు... ప్రతి బూత్‌లో 100% డిజిటైజేషన్ చేయాలనీ రెండు రోజుల్లో మిగిలిన ప్రతి అర్హత కలిగిన ఓటరిని వ్యక్తిగతంగా సంప్రదించి, ఒక్క ఓటరు కూడా మిగిలిపోకుండా డిజిటైజేషన్ పూర్తి చేయాలని ప్రతి కాంగ్రెస్ నాయకులకు , బిఎల్‌ఎ, బూత్ అధ్యక్షుడు, కార్యకర్తను కోరారు. కాంగ్రెస్ బిఎల్‌ఎ లు నాయకులు సమష్టిగా కృషి చేసి కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి బూత్‌ను 100% పూర్తి చేసి, ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టుకుందమన్నారు. బూత్ -- 100% డిజిటైజేషన్... ఇదే మన లక్ష్యం... ఇదే మన విజమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సర్ తాలూకా కోఆర్డినేటర్ ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు భూపతిరెడ్డి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ ముదిరాజ్ కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి కల్వకుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోతుగంటి శంకర్, శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్ వెంకటయ్య గౌడ్ పర్వత్ రెడ్డి,శంకర్ నాయక్ భరత్ గౌడ్ వెంకటేష్ భాస్కర్ సురేష్ రాజేష్ శబ్బు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి మున్సిపల్ శాఖ కిందే హైడ్రా పని చేస్తోంది

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 28 (సింగిడి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహార తీరుపై రాష్ట్ర హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మీడియ ముఖంగా హైడ్రా ద్వారా ప్రభుత్వం సాగించిన దురాక్రమ పాలన, హైడ్రా కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తొలగించాలని హై కోర్టు ఇచ్చిన ఆదేశం పేద ప్రజల విజయమని అధర్మం పై ధర్మం సాధించిన విజయంగా అభివర్ణించారు. హై కోర్టు తీర్పు బీ ఆర్ ఎస్ పేదల పక్షాన సాగిస్తున్న పోరాటానికి వచ్చిన ప్రతిఫలమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన హిట్లర్ పోకడలకు ఈ తీర్పు చెంప పెట్టు అన్నారు. ఏ వ్యవస్థలైన బాబా సాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పని చేయాల్సిందే కానీ ఎనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం కాదని, హైడ్రా కమిషనర్ ను తొలగించాలని ఇచ్చిన తీర్పు రుజువు చేసిందన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ కిందే హైడ్రా పని చేస్తోందని హై కోర్టు తీర్పు తో రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖల మంత్రిగా కొనసాగే నైతిక అర్హతను కోల్పోయారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్టే రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విపత్తుల సమయం



లో ప్రజలకు అండగా ఉండాల్సిన హైడ్రా ప్రజలను విపత్తుల్లోకి నెడుతోందని హైడ్రా పనితీరును తప్పుపట్టారు. తమకు నచ్చిన వారికి నజరానా, నచ్చని వారికి జరిమానా అనే విధానాన్ని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి హైడ్రా ను దుర్వినియోగం చేస్తున్నారు. హైడ్రా తో ప్రజలకు జరిగిన మేలు గోరంత, జరిగిన నష్టం కొండంత అని విమర్శించారు. హై కోర్టుకు సారీ చెప్పిన రంగనాథ్ తనను తొలగించాలని న్యాయస్థానం ఆదేశం ఇచ్చిన తర్వాత తన చర్యలను సమర్థించుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థను గౌరవిస్తారా, లేదంటే ఓ వ్యక్తి దుర్మార్గాలను ప్రోత్సహిస్తారా రేవంత్ రెడ్డి తేల్చుకోవాలని పేర్కొన్నారు. బుల్డోజర్ రాజ్ వైపా రూల్ బుక్ వైపా అనేది రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలని, హైడ్రా లాంటి వ్యవస్థ పేద,మధ్యతరగతి వర్గాల పాలిట హైడ్రోజన్ బాంబు లా మారిందన్నారు. కేసీఆర్ బీ ఆర్ ఎస్ అధికారం లోకి వచ్చిన వెంటనే హైడ్రా భూతాన్ని తరిమికొడతామని ,మొదటి నిర్ణయం ఇదే అవుతుందని జగిత్యాల సభలో కుండబద్దలు కొట్టినట్టు తెలిపారు. రంగనాథ్ పోయి ఇంకో రంగయ్య వచ్చినా రేవంత్ హిట్లర్ పోకడలు మానక పోతే హైడ్రా తీరు మారదు. చేసిన దుర్మార్గాలు చాలవన్నట్టు హైడ్రా కు మరిన్ని అధికారాలు కట్టబెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నేతల రక్తం తో పొలాలు పండించాలన్న రేవంత్ రెడ్డి హైడ్రా తో ప్రజల రక్త మాంసాలు కండ్ల జూస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనకు హిట్లర్ ఆదర్శమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్ప ఈ దేశం లో ఎవరైనా ఉన్నారా? రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతూ నీతులు చెబుతారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న రేవంత్ రెడ్డి పై రాహుల్ గాంధీ మౌనం అనేక అనుమానాలకు తావిస్తున్నాయని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ గా అభివర్ణించారు. రేవంత్ బ్లాక్ మెయిల్ కు రాహుల్ గాంధీ కూడా భాదితుడిగా మారి రాష్ట్రం లో రాక్షస పాలన నడుస్తున్నా ధృతరాష్ట్రుడిలా మారిపోయారా ? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అధికారం లోకి వస్తే జెన్ జీ తరానికి విద్యాశాఖ మంత్రిగా భాధ్యతలు అప్పగిస్తామని రేవంత్ చెప్పడం మిలీనియం జోక్ అన్నారు. రాహుల్ అధికారంలోకి వస్తే రేవంత్ రెడ్డి మంత్రులను నియమిస్తాడా, ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టు ఉంది రేవంత్ వ్యవహార శాలి అని రేవంత్ రెడ్డి పరిపాలనను దుయ్యబట్టారు.

# భక్తి శ్రద్ధలతో గీతాపరాయణం



**వికారాబాద్, జూలై 28 (సింగిడి):** గత కొన్ని రోజులుగా నిర్దేశించిన ఆలయాల్లో మహిళా భక్తులు గీతాపరాయణం చేస్తూ భక్తిని చాటుకుం టున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రకంలోని అలంపల్లి లోని శ్రీ బోనమ్మ గుడిలో గీతా పారాయణం సకల పాప హరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డా, ఏ చంద్రశేఖర్ కూతురు చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డా. ఏ. చంద్రప్రియ పాల్గొన్నారు. భగవద్గీత సందేశాలను అందరితో పంచుకుని, ప్రజలందరూ ధర్మంగా జీవించాలని ఆకాంక్షించారు. భక్తి అనేది కేవలం అధ్యాత్మిక పరమైన అంశమే కాదని శారీక, మానసిక ప్రశాంతతపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. దీంతో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఓర్పు, అలవడుతోందని ఆమె చెప్పారు. ప్రతి వ్యక్తి భక్తి భావం కలిగినప్పుడు సమాజం శాంతికి నిలయంగా మారుతొందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తరయ్యకాలనీలో మాజీ కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, జూలై 29(సింగిడి):** ఓల్డ్ ఆల్వాల్ చిత్తారయ్య కాలనీలో పాదయాత్ర చేసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. పాదయాత్ర నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సర్ కార్యక్రమ గురించి అవగాహన కల్పించుకుంటూ ఇంటింటికి తిరుగుతున్నారు. స్థానిక మౌలిక వసతులపై ప్రజలతో చర్చించి అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, అరుణ్,రాజేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రజలకు అందుబాటులోకి కిమ్స్ ఆస్పత్రి

### ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**అల్వాల్, జూలై 29 (సింగిడి):** అల్వాల్‌లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(టిమ్స్) అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ నీ సందర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్. జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దాదాపు 90 శాతం పనులు పూర్తి అయ్యాయని సెప్టెంబర్ అక్టోబర్ వరకు ప్రారంభిస్తామని అన్నారు. ఆసుపత్రిలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లో ఐసీయులు ఆధునాతన డయాగ్నస్టిక్ లేబరేటరీస్ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈ ఈ ఉషారాణి,డిఈలు వెంకటేష్, ప్రదీప్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభాతవన సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 29-7-2026

# ఎడిటోరియల్

Editorial

## రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా
# ఫ్యూచర్ సిటీ కదిలేనా

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

## స్వాతంత్రోద్యమ గ్రాండ్ ఓల్డ్ లేడీ
# అరుణా అసఫ్ అలీ



స్వాతంత్ర్య ఉద్యమంకు సంబంధించి 'గ్రాండ్ ఓల్డ్ లేడీ' గా వన్నెకెక్కిన అరుణా అసఫ్ అలీ (జూలై 16, 1909 – జూలై 29, 1996) ప్రసిద్ధ భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర మరవని గొప్ప నాయకురాలు. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఆమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది.

అరుణా గంగూలీ, హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మ సమాజ కుటుంబంలో జన్మించింది. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనీతాల్ లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేసింది. దేశములోని అప్పటి పరిస్థితుల్లో అది ఒక మహిళకు గొప్ప ఘనతే. ఆమె కలకత్తాలోని గోఖలే స్మారక పాఠశాలలో బోధించింది. అరుణకు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయ మేర్పడింది. ఆ పరిచయం పెళ్ళికి దారి తీసింది. అరుణ తల్లితండ్రులు మతాలు వేరు (తల్లి హిందూ, తండ్రి ముస్లిం), వయోభేదము (ఇద్దరికీ వయసులో 20 ఏళ్ళకి పైగా తేడా) ఎక్కువన్న భావనతో ఆ పెళ్ళిని వ్యతిరేకించినా 1928లో అరుణ, అసఫ్ అలీని వివాహమాడింది.

అరుణ తండ్రి ఉపేంద్రనాథ్ గంగూలీ తూర్పు బెంగాల్లోని బరిసాల్ జిల్లాకు చెందినవాడు. సంయుక్త రాష్ట్రాల్లో (యునైటెడ్ ప్రావిన్స్)లో స్థిరపడ్డాడు. ఆయన ఒక రెస్టారెంటు యజమాని, సాహసికుడు. ఆమె తల్లి అంబాలికా దేవి, అనేక హృద్యమైన బ్రహ్మసమాజ ప్రార్థనాగీతాలు రచించిన ప్రముఖ బ్రహ్మజ నాయకుడు త్రైలోక్యనాథ్ సన్యాల్ కూతురు. ఉపేంద్రనాథ్ గంగూలీ యొక్క చిన్న తమ్ముడు ధీరేంద్ర నాథ్ గంగూలీ తొలితరం భారతీయ సినిమా దర్శకుడు. మరో సోదరుడు నాగేంద్రనాథ్, ఒక మృత్తికా జీవశాస్త్రజ్ఞుడు, రవీంద్ర నాథ్ టాగూర్ ఏకైక కుమార్తె మీరా దేవిని పెళ్ళి చేసుకున్నాడు. కానీ, కొన్నాళ్ళ తర్వాత వాళ్ళు విడిపోయారు. అరుణ సోదరి, పూర్ణిమా బెనర్జీ భారత రాజ్యాంగ సభలో సభ్యురాలు.

వివాహము తర్వాత అరుణ భారత జాతీయ కాంగ్రెస్ లో క్రియాశీలక సభ్యురాలై ఉప్పు సత్యాగ్రహములో నిర్వహించిన బహిరంగ ప్రదర్శనలలో పాల్గొన్నది. ఆమెను దేశదిమ్మరి అనే అభియోగము మోపి అరెస్టు చేశారు. రాజకీయ ఖైదీలందరి విడుదలకు తోడ్పడిన గాంధీ – ఇర్వింగ్ ఒప్పందముతో 1931లో ఆమెను విడుదల చేయలేదు. అరుణతో పాటు ఖైదులో ఉన్న ఇతర మహిళా ఖైదీలు అరుణను విడుదల చేసే వరకు జైలును వదిలి వెళ్ళేది లేదని పట్టు బట్టారు. మహాత్మా గాంధీ కలుగ జేసుకోవటంతో కానీ వీరు తమ పట్టును సడలించలేదు. ఆ తరువాత ప్రజా ఆందోళన వలన ఆమెను విడుదల చేశారు.

1932లో తీహార్ జైళ్ళో రాజకీయ ఖైదీగా ఉండగా అరుణ జైల్లో రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష నిర్వహించింది. ఆమె ప్రయత్నం ఫలితంగా తీహర్ జైళ్లో రాజకీయ ఖైదీల పరిస్థితి మెరుగైంది. కానీ ఆమెను అంబాలా జైలుకు తరలించి ఒంటరి ఖైదులో ఉంచారు. జైలునుండి విడుదలైన తర్వాత ఆమె రాజకీయాలలో పాల్గొనలేదు. ?

ఆమె 1996, జూలై 29న 87వ ఏట తనువు చాలించింది.
1987లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం, 1996లో భారతరత్న (మరణానంతరం) ఆమెను వరించాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**




# "విశ్వ మానవుడు సి.నా.రె"



డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' -- అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిర పడింది. హనుమాజిపేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటి నుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునేవారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించేవారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథాగానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే -- అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువు తున్నప్పుడు వ్రాసిన..."మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో" అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు --

"వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవానికింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె"

వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో -- విజయంబు సాధించినావా -- విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగా; నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియటును (1948--49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమంలోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక -- 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీకవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954--55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958--59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో -- 'ఆధునికాంధ్ర కవిత్వము -- సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై,1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు -- గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి --"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి, నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయకవిత చదవగా; సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4--9--1981 నుండి 7--8--1985వరకు, సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింపబడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు"నిర్వహించింది ఈ తెలుగు విశ్వ విద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయంలోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, -- 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో -- తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'-- 'విశ్వంభర'ను నిర్మించడంలో,'మట్టీ--మనిషీ--ఆకాశం' వంటి వచనకవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతువర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్యరచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం -- "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలనచిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్రజైన్, ఉషాఖన్నా, బప్పీలహరి -- వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**...9440595494**

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi బుధవారం 29-7-2026

# బ్యాంకుకు వెళ్లాలంటే నీటిలోనే నడక..

## ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు




**గోదావరిఖని, జూలై 28(సింగిడి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్ కుమార్ తెలిపారు. మంగళవారం రిటైర్డ్ ఉద్యోగులతో కలిసి ఆయన నిల్వ నీటిని పరిశీలించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు బ్యాంకులోకి వెళ్లే క్రమంలో జారిపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్, బ్యాంకు అధికారులు వెంటనే స్పందించి నిల్వ నీటిని తొలగించి, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, సుదర్శన్, బూడిద మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాదం, మడమనొప్పికి ఆధునిక చికిత్సలతో మెరుగైన ఫలితాలు

**ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే శాశ్వత వైకల్యాన్ని నివారించే అవకాశం**

**డా.ఆదిత్య సోమయజీ, ఏంఎస్ ఆర్థో,ఫుట్, అంకిల్ సర్జన్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్**



**కరీంనగర్, జూలై28(సింగిడి):** పాదం, మడమ సమస్యలు సాధారణమైనవే అయినప్పటికీ, నొప్పి ఎక్కువయ్యే వరకు చాలా మంది వాటిని నిర్లక్ష్యం చేస్తుంటారు. మడమ నొప్పి, తరచూ బెణకడం, పాదం ఆకృతి మారడం, క్రీడల వల్ల గాయాలు, మధుమేహం కారణంగా వచ్చే పాద సమస్యలను వయస్సు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేయరాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంగళవారం రోజున యశోద హాస్పిటల్ బ్రాంచ్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డా ఆదిత్య సోమయజీ, ఏంఎస్ ఆర్థో సర్జన్ ఈ సందర్బంగా మాట్లాడుతూ, ఫుట్, అంకిల్ నొప్పి ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే తీవ్రమైన సమస్యలతో పాటు శాశ్వత వైకల్యాన్ని కూడా నివారించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం అత్యాధునిక నిర్ధారణ పద్ధతుల ద్వారా సమస్యను ఖచ్చితంగా గుర్తించి, ప్రతి రోగి పరిస్థితికి అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న కోతలతో నిర్వహించే సూక్ష్మ శస్త్రచికిత్సల వల్ల నొప్పి తగ్గడంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుం దని పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక ఇంప్లాంట్లు, త్రిమితీయ ముద్రణ సాంకేతికత సాయంతో క్లిష్టమైన ఎముక విరుగుళ్లు, పాద వికృతులు, ఎముక లోపాలకు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. అవసరమైన సందర్భాల్లో కీళ్లను సంరక్షించే శస్త్రచికిత్సలు, చీలమండ కీళ్ల మార్పిడి ద్వారా నడక సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు. ఆధునిక ఫిజియో థెరపీ, పునరావాస చికిత్సలతో రోగులు త్వరగా రోజువారీ పనులు, ఉద్యోగం, క్రీడలకు తిరిగి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సరైన చెప్పులు ధరించడం, మధుమేహ రోగులు పాదాలను క్రమం తప్పకుండా పరిశీలించుకోవడం, నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా అనేక తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని సూచించారు. ఆరోగ్యమైన పాదాలే చురుకైన, ఆరోగ్యకరమైన జీవితానికి బలమైన పునాది అని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశం లో బ్రాంచ్ మేనేజర్ రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవయవ వైఫల్యంతో బాధపడుతున్న వారికి సీఆర్ఆర్టీతో ప్రాణరక్షణ

**నిరంతర మూత్రపిండ ప్రత్యామ్నాయ చికిత్సతో అత్యవసర రోగులకు మెరుగైన అవకాశం**

**మెడికవర్ అస్పత్రి వైద్యులు**



**కరీంనగర్, జూలై 28(సింగిడి):** అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు నిరంతర మూత్రపిండ ప్రత్యామ్నాయ చికిత్స (సీఆర్ఆర్టీ) అపర సంజీవనిలా పనిచేస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఆర్ఆర్టీ యంత్రం పనితీరు, ప్రయోజనాలను వివరించారు. తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స విభాగంలో ఉన్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నప్పుడు ఈ చికిత్స అత్యంత కీలకమని చెప్పారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని రోగులకు 24 గంటల పాటు నిరంతరంగా రక్తాన్ని శుద్ధి చేస్తూ శరీరంలోని వ్యర్థాలు, అదనపు ద్రవాలను తొలగించడం ద్వారా గుండె, ఊపిరితిత్తులు, కాలేయంపై ఒత్తిడి తగ్గి కోలుకునే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్టీ యంత్రాన్ని సమర్థంగా వినియోగించి పలువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను వైద్య బృందం కాపాడగలిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో ఈ చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, అత్యవసర వైద్య నిపుణుడు డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంకతో పాటు, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ల భూమిపై కబ్జా..

**రజకుల జీవనాధారంపై దాడి**

**భూమిని కాపాడాలని వేడుకోలు**



**గోదావరిఖని, జూలై 28(సింగిడి):** ఊరికి ఆడబిడ్డలమైన మాకు అన్యాయం చేయొద్దు.. ప్రజల సేవ కోసం ప్రభుత్వం కేటాయించిన దోబీ ఘాట్ల భూమిని కబ్జా చేసి ఇటుక బట్టీలకు అద్దెకు ఇస్తున్నారు. మా జీవనాధారాన్ని కాపాడి, భూమిని మాకు అప్పగించాలని రజక కులస్తులు కన్నీటి పర్యంతమై వేడుకుంటున్నారు. మంగళవారం గ్రామంలోని దోబీ ఘాట్ల వద్ద ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో రజక కులస్తులు మాట్లాడుతూ..గ్రామ ప్రజల అవసరాల కోసం, రజకులు బట్టలు ఉతికేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 369 లో రెండు ఎకరాల 15 గుంటల స్థలాన్ని కేటాయించి దోబీ ఘాట్లను ఏర్పాటు చేయించారని తెలిపారు. అంతేకాకుండా బోరు సౌకర్యం కూడా కల్పించారని చెప్పారు. కాగా , ప్రస్తుతం బీఎస్పీ నాయకుడు పేగ నరేష్ ఆ భూమి తనదేనంటూ కబ్జా చేసి ఇటుక బట్టీలకు అద్దెకు ఇస్తున్నారని రజక కులస్తులు ఆరోపించారు. తమను భయభ్రాంతులకు గురిచేస్తూ దోబీ ఘాట్లను వినియోగించుకోకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. గ్రామానికి సేవలందించే రజక కులస్తులమైన తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం కేటాయించిన భూమిని తిరిగి తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి గ్రామస్తులు, రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమకు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. తమ న్యాయ పోరాటానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని రజక కులస్తులు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సుందిళ్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు జనగామ మల్లేష్, జనగామ సమ్మయ్య, జనగామ నరేష్, జనగామ సురేష్, జనగామ స్వామి, జనగామ రంగయ్య, రేగళ్ల అశోక్, శ్రీరాముల నారాయణ, రేగళ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు గిరి ప్రదక్షిణ భక్తులకు ఆహ్వానం

- రైతుల సంక్షేమం, సమృద్ధి వర్షాల కోసం నిర్వహణ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలి
- నారాయణపూర్ ప్రాజెక్టు ముంపుకు గురయ్యే ప్రతి ఇంటికి న్యాయమైన పరిహారం అందజేస్తాం
- ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం పిలుపు



**కరీంనగర్, జూలై 28(సింగిడి):** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 5 గంటలకు శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి సంక్షేమం కోసం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇది ఏ రాజకీయ పార్టీ, మతం లేదా వర్గానికి సంబంధించిన కార్యక్రమం కాదని, ఆధ్యాత్మిక కార్యక్రమంగా మాత్రమే చూడాలని సూచించారు. కొండగట్టు క్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి సౌందర్యానికి నిలయమని, నరసింహ, శివ స్వరూపాల సమ్మేళనంగా ఆంజనేయ స్వామి విగ్రహం దేశంలోనే అరుదైనదని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు కొండగట్టుకు వస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ, బాసర, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు వంటి ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొంటూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో గిరి ప్రదక్షిణలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులు 90 శాతం పూర్తయ్యాయని, ప్రాజెక్టు పూర్తయ్యాక ముంపునకు గురయ్యే ప్రతి ఇంటికి న్యాయమైన పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎంపిక చేసిన 40 ఇళ్లకు పరిహారం చెల్లించకపోయినా, తమ ప్రభుత్వమే వారికి పరిహారం అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజల సహకారంతో తిప్పికొడతామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి సహకార పరపతి సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గంగన్న, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు..

**గోదావరిఖని, జూలై 28(సింగిడి):** ఖనిలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో, డాక్టర్ భవ్య ఐ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. మొబైల్, డిజిటల్ స్క్రీన్ల అధిక వినియోగం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయని డాక్టర్ భవ్య తెలిపారు. దృష్టి లోపాలను ముందుగానే గుర్తించి క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జైపాల్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



- తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డి కీలకపాత్ర
- ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు రామారావు

**కరీంనగర్, జూలై 28(సింగిడి ):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో కేంద్ర మాజీ మంత్రి కే. శే. ఎస్. జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైపాల్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రామారావు మాట్లాడారు. అప్పటి యూపీఏ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు జైపాల్ రెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అనర్గళ ప్రసంగాలతో పార్లమెంట్‌లో అన్ని పార్టీల నాయకుల ప్రశంసలు అందుకుని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన ఎప్పుడూ ముందుండేవారని, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పదవీచ్యుతి అనంతరం ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు మంజూరులోనూ ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. నేటి యువత జైపాల్ రెడ్డి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబటి జోగిరెడ్డి, రొంటాల కేశవరెడ్డి, సంధ్యారాణి, జిల్లా అంజయ్య, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ఆదర్శ ఆసుపత్రి



- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి, జూలై 28(సింగిడి):** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండున్నరేళ్లలో రూ. 131.62 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రిలో రూ. 40 లక్షలతో అత్యాధునిక వైద్య పరికరాలు, రూ. 50 లక్షలతో ఎస్ఎన్‌సీయూ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు, 6,478 జనరల్ సర్జరీలు, 5,067 డెలివరీలు, 3,096 కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ. 52 కోట్లతో 50 పడకల ఆసుపత్రిని 100 పడకలకు విస్తరిస్తున్నామని, వచ్చే ఏడాది ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.


## వీణవంక పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ తనిఖీ



- మల్లారెడ్డిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభం

**జమ్మికుంట, జూలై 28 (సింగిడి):** వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ మాధవి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని నేరాల రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, మాల్ఖానా, శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఏసీపీ పేర్కొన్నారు. వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసీపీ మాధవి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ ,వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఆవుల తిరుపతి , పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## సింగరేణిలో సమ్మె సైరన్..

- ఆగస్టు 16 నుంచి నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ హెచ్చరిక

**గోదావరిఖని, జూలై 28(సింగిడి ):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏఐటియుసి జారీ చేసిన సమ్మె నోటీసుపై కేంద్ర కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డా. సస్వతీ రాథ్ సమక్షంలో మంగళవారం హైదరాబాద్‌లో రెండో విడత చర్చలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మెడికల్ బోర్డు ద్వారా ఇప్పటికే పరీక్షలు నిర్వహించబడిన కార్మికులకు రీ–మెడికల్ పరీక్షలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని యాజమాన్యానికి సూచనలు జారీ చేయబడ్డాయి. సమ్మెకు సంబంధించిన డిమాండ్లపై ఆగస్టు 6వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించబడింది. అయితే సమస్యలు పరిష్కారం కాకపోతే ఆగస్టు 16వ తేదీ నుంచి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మె చేపడతామని ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ హెచ్చరించారు. సమావేశంలో సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, వై.వి.రావు, సమ్మయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి


**కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**గోదావరిఖని, జూలై 28(సింగిడి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ, డీఎంఎఫ్‌టీ తదితర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల నాణ్యత, నిధుల వినియోగంపై సమీక్షించారు. అనంతరం విఠల్‌నగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను అంచనాలతో వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో రెండు రోజులు భారీ వర్షాలు

**రైతులకు కలెక్టర్ కీలక సూచనలు**



**పెద్దపల్లి, జూలై 28(సింగిడి):** పెద్దపల్లి జిల్లాలో జూలై 28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రైతులు వరికి బదులుగా కంది, పెసర, నువ్వులు, పొద్దుతిరుగుడు, అలసంద, చిరుధాన్యాలు వంటి ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు విత్తనాల విత్తనానికి అనుకూలమని, సకాలంలో విత్తనాలు వేస్తే మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**మున్సిపల్ సిబ్బందికి మొక్కలు పంపిణీ చేసిన చైర్ పర్సన్**



**జమ్మికుంట, జూలై 28 (సింగిడి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవంలో భాగంగా హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మున్సిపల్ కార్మికులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం ఒక యజ్ఞంల నిర్వహించాలని ఇది మన అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం మేనేజర్ భూపాల్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సీనియర్ నాయకులు వాణి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి వినయ్ తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
29-7-2026


# హుజురాబాద్ గడ్డ ఈటెల రాజేందర్ అడ్డా

**జమ్మికుంటలో ఘనంగా ఈటల దంపతుల పెళ్లిరోజు వేడుకలు**

**రాజేందర్ అన్న రాక కోసం ఎదురుచూస్తున్న ప్రజలు**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు**



**జమ్మికుంట, జూలై 28 (సింగిడి):** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నాయకులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ జమున దంపతుల పెళ్లిరోజు వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈటల రాజేందర్ జమున ల పెండ్లి రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ ఆధ్యక్షుడు జీడీ మల్లేష్,పట్టణ ఉపాధ్యక్షుడు కొమ్ము అశోక్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నేతగా ఈటల రాజేందర్ కి తెలంగాణాలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నవని బీజేపీ నాయకులు కొనియాడారు. అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడే వ్యక్తి ఈటల అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఈటల రాజేందర్ పాత్ర ఎనలేనిదని నాయకులు గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈటల రాజేందర్ ఎనలేని సేవ చేసి, హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచాడని వారు కితాబిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎవరికి ఏ ఆపద వచ్చిన గుర్తొచ్చే వ్యక్తి ఈటెల రాజేందర్ అని, ప్రతి ఇంటిలో ఈటలను పెద్దకొడుకు లాగ బావిస్తారని తెలిపారు. ఈటల రాజేందర్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈటల పైన అసత్యపు ఆరోపణలతో పార్టీ నుండి వెళ్లగొట్టాడని, అప్పుడు ఈటల రాజేందర్ సతీమని జామునమ్మ అతనికి అండగా ఉండి ప్రెస్ మీట్ పెట్టి అధర్మానికి వ్యతిరేకంగా మీరు కొట్లాడండి మీకు నేను కష్టపడి డబ్బులు సంపాదించి ఇస్తానని చెప్పి చెప్పిన గొప్ప వ్యక్తి జమునమ్మ అని గుర్తు చేశారు. 2021లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి,ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసిన హుజురాబాద్ ప్రజలు మాత్రం ధర్మం వైపు నిలబడి ఈటల రాజేందర్ కి అండగా నిలబడి గెలిపించుకున్నారని ఆ గెలుపు చారిత్రాత్మకమైనదని అన్నారు. అలాంటి నాయకున్ని 2023 లో జరిగిన ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి కుటుంబం చేసిన సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ లోపడి ఓడగొట్టుకొని ఈ ప్రాంత ప్రజలు చాలా బాధపడుతున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. ఇప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి కనపడుతుంది తప్ప ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. ఇప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఈటల రాజేందర్ ఇంటి తలుపు తడుతున్నారని, మళ్ళీ ఈటల రాజేందర్ హుజురాబాద్ కు రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజేపీ అధికారం రావడంలో ఈటల రాజేందర్ ప్రముఖ పాత్ర పోషించే విధంగా భగవంతుడు ఆయనకు శక్తిని ఇవ్వాలని కోరారు. రాజేందర్ జమునల దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో, నిండు నూరేండ్లు వుండాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యకమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుతో పాటు జీడి మల్లేష్,కొమ్ము అశోక్, ఇల్లందకుంట మండల బీజేపీ మాజీ ఆధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పల్లపు రవి,పోడేటి అనిల్ సర్పంచులు గట్టు వీరన్న గౌడ్, గరిగంటి శ్రీధర్, అంబరగొండ బాపురావు,బిజెపి నాయకులు కట్కూరి నర్సిరెడ్డి,మేకల సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకుడు నస్సిరొద్దీన్ బీజేపీ నాయకులు గాదె మహేష్, రాచపల్లి వెంకటేష్,ఆరెల్లి భాస్కర్, చింతల మహేందర్ కోరే రవీందర్,మేదరి రవీందర్, పరశురాం గౌడ్,గండికోట సమ్మయ్య, పసునూటి శివ, లకిడే రాజు,పనికారి రమేష్,ఉడుగుల మహేందర్, మురికి మహేష్,,కొండపర్తి ప్రవీణ్,ముకుంద సుధాకర్, బుర్ర కుమార్, నాయిర్నేని రమేష్,బొజ్జ శరత్, మల్లాడి సమ్మిరెడ్డి,సుంకరి శ్రీనివాస్,శనిగరపు రవి, సమ్మయ్య,కొండ్ల నగేష్ మోతే అర్జున్, సంతోష్, పర్లపెల్లి శ్రీనివాస్,కుక్కల రమేష్, ఎదులాపురం అశోక్,పసునూటి మల్లికార్జున్, పంజాల సంతోష్ గౌడ్, నాగపురి విజయ్,చంద సంతోష్ అప్పాల రవీందర్,తాళ్లపల్లి పాని గౌడ్ పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం

**మూడు లక్షల మొక్కల పంపిణీ, లక్ష మొక్కల నాటడమే లక్ష్యం**

**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, జూలై 28(సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయినగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినగర్‌లో సుమారు 500 మొక్కలను నాటారు. నగరంలోని ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, మొత్తం మూడు లక్షల మొక్కలను ప్రజలకు అందజేసి, వివిధ డివిజన్లలో మరో లక్ష మొక్కలను నాటాలని నగరపాలక సంస్థ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం మొక్కల పెరుగుదలకు అనుకూల సమయమని, ప్రజల భాగస్వామ్యంతో కరీంనగర్‌ను పరిశుభ్ర, హరిత నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమణ్, వంగల పవన్ కుమార్, కాలనీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, స్థానికులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**




**జమ్మికుంట, జూలై 28 (సింగిడి):** సర్ ప్రక్రియకు సమయం లేదని మరో వారం రోజుల్లో ఈ కార్యక్రమానికి తెరపడనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును రక్షించుకోవడం కోసం సర్ దరఖాస్తు ఫారం లను పూర్తి చేసి స్థానిక బిఎల్ఓ లకు అందించాలని ఆయన కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ 23వ వార్డు సంబంధించిన కొంతమంది వ్యక్తులు ప్రస్తుతం అందుబాటులో లేకుండా విదేశాలలో ఉండడంతో వారి ఫారంలను తానే స్వయంగా నింపి వారికి బాసటగా నిలిచారు. ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉన్నప్పటికీ సర్ ప్రక్రియ ముగుస్తున్న సందర్భంగా ప్రతి ఓటు కీలకమని భావించి అందుబాటులో లేని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి వారి దరఖాస్తు ఫారంలను స్వయంగా నింపి స్థానిక బీఎల్ఏ కు అందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సర్ దరఖాస్తు ఫారంలను నింపి స్థానిక బి ఎల్ ఏ లకు అందించాలని సూచించారు. పట్టణ ప్రజల సౌకర్యం కోసం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి సర్ సేవలను అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని 100% ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేసి జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## కెసిఆర్ దూరదృష్టితోనే కల్యాణలక్ష్మి పథకం

**కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందించాలి**

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై 28 (సింగిడి) :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితోనే కళ్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని ప్రతి పేదింటి ఆడబిడ్డకు మేనమామ కానుకగా లక్ష రూపాయలను అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని వీణవంక ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన దూరదృష్టి తోని ప్రతి పేదింటి ఆడపిల్ల పెళ్లికి కానుకగా లక్ష 116 రూపాయలను అందించాలని సంకల్పించి కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచిపోయారని కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానని ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేర్చడం లేదని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన విమర్శించారు. రైతులు మహిళలు పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి తోపాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్‌ఓలదే..

**100% ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి**

**బిఎల్‌ఓ, బిఎల్ఎలకు సూచించిన కాంగ్రెస్ నేత దేశిని కోటి**



**జమ్మికుంట, జూలై 28 (సింగిడి) :** సర్ ప్రక్రియ సమయం దగ్గర పడుతుందని ఎట్టి పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా బి ఎల్ ఓ బి ఎల్ ఏ లు జాగ్రత్తలు తీసుకొని 100% ఓటర్ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని బి ఎల్ ఓ బి ఎల్ ఏ లకు సూచించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ లిస్టులో నమోదు చేయాలని సర్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అర్హుడైన ప్రతి ఒక్కరి ఓటు ను ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని వారికి తెలిపారు. సర్ గడువు దగ్గర పడుతుందని ఆగస్టు 3 వరకు 100% ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటు హక్కును కోల్పోయే విధంగా విధులు నిర్వహించవద్దని వారికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును సర్ లో చేర్చి వారి ఓటును రక్షించాల్సిన బాధ్యత మనదే అని వారికి తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ బి ఎల్ ఏ లతోపాటు 204 బూత్ అధ్యక్షులు మడి పోజు నాలుగవ వార్డు అధ్యక్షులు టెంకురాల కిషోర్ 205 బూత్ అధ్యక్షులు ఆడెపు దేవరాజ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషిచేద్దాం

- బ్లాక్ స్పాట్లలో తక్షణ చర్యలు చేపట్టాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు





**సంగారెడ్డి బ్యూరో, జూలై 28 (సింగిడి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి, బ్లాక్ స్పాట్లలో తక్షణ నివారణ చర్యలు చేపట్టడం ద్వారా జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు, వాటికి దారితీస్తున్న కారణాలపై అధికారులతో వివరంగా చర్చించారు. ప్రమాదాల నివారణకు ప్రతి శాఖ చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ప్రమాదం జరిగినా దాని వెనుక ఉన్న కారణాలను పూర్తిస్థాయిలో విశ్లేషించి, భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించడం, గుంతలు, ఎత్తుపల్లాలను వెంటనే మరమ్మతు చేయడం, అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాటు చేయడం, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హాట్ స్పాట్లు, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సైనేజీలు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు జిల్లాలోని ట్రామా కేర్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్యులు, అత్యవసర పరికరాలు, అంబులెన్స్ సేవల వివరాలను సమీక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత కాదని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి అమూల్యమైన మానవ ప్రాణాలను కాపాడే దిశగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, డీఎస్పీలు, రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తుల ఎగుమతులకు అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తా..

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ, జూలై 28 (సింగిడి):** చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లాలో ఉత్పత్తి అవుతున్న చేనేత, వివిధ రకాల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు రావడమే లక్ష్యంగా పనిచేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఉన్నారు. ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంగళవారం పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా వరంగల్ నుంచి చేనేత, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఎగుమతిదారులకు అందించిన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు, నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశానికి చేపట్టిన కార్యక్రమాలు ఏమిటని లోక్‌సభలో ఆమె ప్రశ్న లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వరంగల్ ఉత్పత్తులకు ఎగుమతుల పరంగా విశేష అవకాశాలు ఉన్నాయని లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ కార్యక్రమం కింద వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో టెక్స్‌టైల్స్, వరంగల్ చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్కజొన్నలను ఎగుమతి సామర్థ్యం కలిగిన ప్రధాన ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ. 25,060 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్'ను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలు, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో ఎగుమతిదారులకు మద్దతు అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు.

## యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**అడిషనల్ ఎస్పీ రమేష్**




**నల్లగొండ ప్రతినిధి జూలై 28(సింగిడి):** యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నల్లగొండ అడిషనల్ రమేష్ అన్నారు. మంగళ వారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండలో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా యువజన అధికారి శ్రీ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల లోని నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ యువత అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

# రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, జూలై 28 (సింగిడి):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. కొంతమంది రైతులు ఇదివరకే పత్తి, కంది వంటి పంటలు సాగు చేయడం జరిగిందని, అలాంటి పంటల్లో అంతర పంటలు వేసుకోవాలని, తద్వారా పంటల సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించిన "రైతు నేస్తం 100 వ ఎపిసోడ్" కార్యక్రమానికి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా, జిల్లాలోని దోమలపల్లి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అల్పపీడనద్రోణి వల్ల సెప్టెంబర్ మాసంలో కూడా వర్షాలు వచ్చే అవకాశం లేదని, అంతేకాక ఎగువ న ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు లేనందున, శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం లేదని,అందువల్ల నల్గొండ జిల్లాకు జీవనాధారమైన నాగార్జునసాగర్, ఏ ఎంఆర్పి ప్రాజెక్టులు కూడా నిండే పరిస్థితి లేదని, వీటన్నిటిని దృష్టిలో రైతులు కందులు, మిల్లులు, ఉన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బోర్లు ,ఎత్తిపోతల పథకాల కింద, అలాగే సాధారణ వ్యవసాయం ఎలా చేయాలో కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు. ఎల్ నినో దృష్ట్యా రైతులు ఉద్యాన పంటలు, ఆలోచించాలని ఆయన తెలిపారు .రైతు నేస్తం ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ, పద్ధతులు తెలుసుకుంటూ వ్యవసాయం సాగు చేస్తే త్వరగా వ్యవసాయం ముందుకు వెళుతుందని, రైతులు కష్టాల భారం నుండి తప్పించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ డిడి శేఖర్ , హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## జలసిరితో రైతులకు సాగునీటి భరోసా



**నూతనకల్, జూలై 28(సింగిడి):** ఎల్ నినో నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు అధిగమిం చేందుకు భూగర్భ జలాలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఆర్డీఏ పీడీ సన్యాసయ్యా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు,ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వీబీజీరాంజీ పథకంలో భాగంగా గ్రామాల్లో ఇంకుడు గుంతలు,ఊర,పంట కుంటల తవ్వకాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, ప్రత్యేక అధికారి భారతి,తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, సర్పంచులు,వివిధ శాఖ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోదాడలో కలెక్టర్ పర్యటన..

**విద్య, గృహ నిర్మాణాలపై దృష్టి**



**కోదాడ,జూలై 28(సింగిడి):** జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం కోదాడలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కాసేపు ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకొని, లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జేఎస్ఎన్ మూర్తి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జున బెరడు ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

## చెడు కొలెస్ట్రాల్, గుండె సమస్యలపై గాండీవం..!



నేటి ఆధునిక జీవనశైలిలో మార్పులు, ప్రజల ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో అధిక కొలెస్ట్రాల్ సమస్య కూడా పెను ముప్పుగా మారింది. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణం అవుతుంది. ఇది రక్త ధమనుల్లో పేరుకుపోయి, రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ధమనుల్లో పేరుకుపోయే కొవ్వును ప్లేక్ అంటారు. దీని కారణంగా గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. అందుకే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవడానికి ఆయుర్వేదంలో ఎన్నో పరిష్కారాలు ఉన్నాయి. అందులో ఒకటి అర్జున బెరడు. దీంతో కొలెస్ట్రాల్ తగ్గించుకోవడం ఎలాగో ఇక్కడ తెలుసుకుందాం..

నిపుణుల అభిప్రాయం ప్రకారం, అర్జున బెరడులో వివిధ యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు ఉంటాయి. ఈ సమ్మేళనాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది గుండెను బలోపేతం చేస్తుందని, రక్త నాళాలను శుభ్రపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అర్జున బెరడుతో తయారుచేసిన కషాయం లేదా నీటిని మీరు తాగొచ్చు. ఇది సిరల్లో పేరుకుపోయిన చెత్తను క్రమంగా తొలగిస్తుంది.


అర్జున బెరడు కషాయం గుండెకు చాలా ప్రయోజనకరం. ఇది గుండె కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇంకా, మెరుగైన రక్త ప్రవాహం గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అర్జున బెరడు అధిక రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయకారిగా పనిచేస్తుంది. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకునే ముందు మీరు నిపుణుడిని సంప్రదించాలి. ఎందుకంటే ఇది ప్రయోజనాలు, అప్రయోజనాలు రెండింటినీ కలిగి ఉంటుంది.

**అర్జున బెరడును ఎలా ఉపయోగించాలి..**



అర్జున బెరడు పొడి ఒక టీ స్పూన్ తీసుకోవాలి. దీనికి ఒక గ్లాస్ నీరు తీసుకోవాలి. ముందుగా అర్జున బెరడు, లేద పొడిని తీసుకుని ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా నానబెట్టండి. ఉదయం 7 నిమిషాల పాటు సన్నని మంటమీద మరిగించాలి. ఆ తరువాత దానిని వడకట్టి ఖాళీ కడుపుతో గోరువెచ్చగా తాగండి. 6 నుండి 8 వారాల పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల తేడా కనిపిస్తుంది.

**అర్జున బెరడు ప్రయోజనాలు:**
అర్జున బెరడులో ఫ్లేవనాయిడ్స్, టానిన్లు, ట్రైటెర్పెనాయిడ్స్, సపోనిన్లు వంటి ఫైటో కెమికల్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటుగా, అర్జునోలిక్ యాసిడ్, గల్లిక్ యాసిడ్, ఎలాజిక్ యాసిడ్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అర్జున్ బెరడులో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ లక్షణాలు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించడంలో



సాయపడతాయి. అర్జున బెరడు అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.

అంతేకాదు.. తరచుగా విరేచనాలు, జీర్ణసమస్యలతో బాధపడేవారికి అర్జున బెరడు మంచి ఔషధంగా పనిచేస్తుంది.. ఇందులో ఉండే టానిన్లు అస్ట్రింజెంట్ లక్షణాల్ని కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడంలో సాయపడతాయి. పైగా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శరీరంలోని మంట, వాపుని తగ్గిస్తుంది.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**
నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుండె లేదా రక్తపోటు మందులు తీసుకునేవారు దీనికి దూరంగా ఉండాలి. మీరు దీన్ని తాగాలనుకుంటే, వైద్యుడిని సంప్రదించండి.

# జొన్నలతో 10రోజుల్లో స్లిమ్ పక్కా!



జొన్నల్లో ఐరన్, కాల్షియం, పొటాషియం, పాస్ఫరస్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిలోని ఫైబర్ వల్ల కొంచెం తిన్నా కడుపు నిండుగా అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది, ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచిది. జొన్నలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి. ఇవి రక్తంలోని షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరగకుండా అదుపులో ఉంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫిట్‌గా కూడా మారతారు.

జొన్నలు తింటే శారీరక లాభాలతో పాటు మానసిక సమస్యలు కూడా దూరమవుతాయి. జొన్నల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జొన్నల్లో విటమిన్స్ థయామిన్, నియాసిన్, ఫోలేట్స్, రిబోఫ్లేవిన్స్‌లు ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. గోధుమలు లేదా ఇతర ధాన్యాలు పడని వారు నిరభ్యం తరంగా ఈ జొన్న ఇడ్లీలను తీసుకోవచ్చు. తయారీ కూడా చాలా సులువు. జొన్నలు ఉపయోగించడం వల్ల శరీరానికి కావాల్సిన అధిక పీచు పదార్థం లభిస్తుంది. ఇలాంటి ధాన్యాలు జీర్ణక్రియను మెరుగు పరచడమే కాకుండా, శరీరానికి నెమ్మదిగా శక్తిని అందిస్తూ రోజంతా ఉత్సాహంగా



ఉండేలా చేస్తాయి.

**తయారీ విధానం:**
ముందుగా జొన్న రవ్వను, మినపప్పును విడివిడిగా 5 నుండి 6 గంటల పాటు నానబెట్టాలి. నానిన పప్పును మెత్తగా రుబ్బి, అందులో జొన్న రవ్వను కలిపి ఇడ్లీ పిండిలా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా పులియబెట్టడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల పిండిలో మంచి బాక్టీరియా వృద్ధి చెంది జీర్ణశక్తిని పెంచుతుంది. ఇక ఆ మరుసటి రోజు ఉదయం సాధారణ ఇడ్లీల మాదిరిగానే ఆవిరి మీద ఉడికిస్తే వేడివేడి జొన్న ఇడ్లీలు రెడీ.

చాలామంది జొన్న ఇడ్లీలు గట్టిగా ఉంటాయని భావిస్తారు. కానీ సరైన పద్ధతిలో పులియబెడితే ఇవి చాలా మెత్తగా వస్తాయి. వీటిని అల్లం పచ్చడి, పల్లీల చట్నీ లేదా సాంబార్‌తో తీసుకుంటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన మార్పు కోరుకునే వారు వారంలో కనీసం మూడు సార్లు ఇలాంటి చిరుధాన్యాల అల్పాహారాన్ని తీసుకోవడం ఉత్తమం





### భోజనం చేసిన కాసేపటికే
# మళ్లీ ఆకలిగా అనిపిస్తుందా?
## జాగ్రత్త.. డేంజర్ బెల్స్ మోగినట్లే!

చాలా మందికి భోజనం చేసిన కాసేపటికే ఆకలిగా అనిపిస్తుంటుంది. దీంతో స్వీట్లు వంటి ఇంట్లో ఉన్న డిజర్ట్స్ లాగించేస్తుంటారు. అసలు ఇలా ఎందుకు అనిపిస్తుందో మీరెప్పుడైనా ఆలోచించారా? నిజానికి.. మీ ఒంట్లో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయడం లేదని చెప్పే సూచిక ఇది. ఇది డయాబెటిస్‌కు సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ ప్రకారం తరచుగా ఆకలిగా ఉండటం అనేది శరీరంలోని చక్కెర స్థాయిలలో తేడాల కారణంగా ఇన్సులిన్ పనితీరు బలహీనపడుతుందని సూచిస్తుంది. దీని అర్థం శరీరంలోని ఇన్సులిన్ హార్మోన్ రక్తం నుంచి కణాలకు గ్లూకోజ్‌ను సరిగ్గా అందించలేకపోతుంది. దీని కారణంగా, శరీరానికి సరైన శక్తి లభించదు. దీని వల్ల మెదడు పదే పదే ఆకలిని సూచిస్తుంది. వైద్య పరిభాషలో దీనిని పాలీఫాగియా అంటారు. కాబట్టి డయాబెటిస్ హెచ్చరిక సంకేతాలు ఏమిటి, ఈ రకమైన సమస్యను నివారించడానికి ఏమి చేయాలో నిపుణుల మాటల్లో ఇక్కడ తెలుసుకుందాం..

శరీరంలో డయాబెటిస్ మొదలయ్యే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. చాలా మంది వీటిని సాధారణమైనదిగా విస్మరిస్తారు. కానీ ఇలా చేయడం మంచిది కాదు. ప్రారంభ దశలోనే ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా ఇటువంటి వ్యాధులను నివారించవచ్చు. లేకపోతే డయాబెటిస్ మీ జీవితాన్ని నాశనం చేస్తుంది. దీనికి చికిత్స లేనందున దానిని నియంత్రణలో ఉంచడం చాలా అవసరం.

**మధుమేహాన్ని వచ్చే ముందు కనిపించే లక్షణాలు**

ఆకలి పెరగడంతో పాటు దాహం కూడా పెరుగుతుంది.
తరచుగా మూత్ర విసర్జన.
బలహీనత.



మసక దృష్టి.

**ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంది?**

కుటుంబంలో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే
స్వీట్లు తినడం... అధిక బరువు ఉండటం
వ్యాయామం లేకపోవడం
ఒకే చోట ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం


**ఎలా నివారించాలి?**
కొవ్వు తక్కువగా, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.
ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు వ్యాయామం చేయాలి.
తక్కువ చక్కెర తీసుకోవాలి.
మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.



### పెట్టుబడి అవసరం లేదు..
# రోజుకు 2గంటలు పనిచేస్తే చాలు..
## నెలకు రూ. 1 లక్ష పక్కా!

వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, పెట్టుబడి లేదనే ఆలోచన చాలామందిని వెనక్కి లాగుతుంది. అయితే, ఈ ఆధునిక యుగంలో పెట్టుబడి లేకుండానే వ్యాపారాన్ని ప్రారంభించడానికి అనేక ఉచిత ఆన్‌లైన్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి.

మొదట, మీ వ్యాపారానికి ఒక బ్రాండ్ పేరును ఎంపిక చేసుకోవడం అవసరం. చీుఎవటశ్రీఅఇ లాంటి వెబ్‌సైట్‌లు ఈ ప్రక్రియను సులభతరం చేస్తాయి, ఉచితంగా విభిన్నమైన పేర్లను సూచిస్తాయి. తరువాత, సోషల్ మీడియా మార్కెటింగ్ చాలా కీలకం. ఝఅఝ.ఏశీఎ లాంటి ప్లాట్‌ఫామ్‌లు గ్రాఫిక్ డిజైనింగ్ నైపుణ్యాలు లేని వారికి కూడా ఆకర్షణీయమైన సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు రూపొందించడానికి సహాయపడతాయి. ఇది మీ ఉత్పత్తులు లేదా సేవలను ప్రభావవంతంగా ప్రచారం చేయడానికి ఉపయోగపడుతుంది.



వెబ్‌సైట్ అవసరం ఉన్న వారికి ఌఎజూవఎతీఋఎ వంటి సైట్‌లు ఉచితంగా డ్రాగ్ అండ్ డ్రాప్ పద్ధతిలో వెబ్‌సైట్‌ను డిజైన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయి.

చివరగా, కస్టమర్ల నుండి చెల్లింపులను స్వీకరించడానికి Razorpay, Cashfree లేదా Stripవ వంటి పేమెంట్ గేట్‌వేలు ఉన్నాయి. ఇవి మీ బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేసి, కస్టమర్లు వివిధ పద్ధతులలో (క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ) చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తాయి. ఈ ఉచిత టూల్స్ సహాయంతో, మీరు మొదట్లో ఎలాంటి పెద్ద పెట్టుబడి పెట్టకుండానే మీ వ్యాపార ఆలోచనను మార్కెట్‌లో పరీక్షించుకోవచ్చు. విజయవంతమైతే, అప్పుడు అవసరమైన రిజిస్ట్రేషన్లు, ఇతర లాంఛనాలకు వెళ్లవచ్చు.

# ఉద్రిక్తతలున్నా రాణించిన సూచీలు..
## సెన్సెక్స్ 900 పాయింట్లు పైకి

స్టాక్ మార్కెట్
Stock Market

***ముంబయి: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను నిలిపివేయడానికి సిద్ధమంటూ ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి పేర్కొన్నారంటూ వచ్చిన వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేసింది. దీంతో ఉద్రిక్తతల వేళ వరుస నష్టాలు చవిచూసిన సూచీలు.. లాభాల్లోకి వచ్చాయి. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 1100 పాయింట్ల మేర లాభపడింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.453 లక్షల కోట్లకు చేరింది.***



సెన్సెక్స్ ఉదయం 79,530.48 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,116.19) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడిన సూచీలు ఇంట్రాడేలో 80,303.83 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 899.71 పాయింట్ల లాభంతో 80,015.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 285.40 పాయింట్ల లాభంతో 24,765.90 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, రిలయన్స్, బీఈఎల్ స్టాక్స్ లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.89 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 5150 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**లాభాలకు కారణాలు ఇవీ..**
న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను ఆపేందుకు ఇరాన్ అంగీకారం తెలిపినట్లు వార్తలు వచ్చాయి. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీతో ఇరాన్ చర్చలకు సిద్ధమైందన్న వార్తలూ యుద్ధం త్వరలోనే ముగియబోతుందన్నసంకేతాలిచ్చాయి. అయితే, ఆ వార్తలను ఇరాన్ ఖండించడం గమనార్హం.

మూడు రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో మన మార్కెట్ సూచీలు లాభపడ్డాయి.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు త్వరలోనే చల్లారొచ్చన్న అంచనాలతో ప్రపంచ మార్కెట్లు నేడు రాణించాయి. నిన్న భారీగా పతనమైన దక్షిణ కొరియా కోస్పీ నేడు 9 శాతం మేర లాభపడింది. జపాన్, హాంకాంగ్, చైనా మార్కెట్లు కూడా రాణించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. నిన్నటి అమెరికా మార్కెట్లు కూడా రాణించాయి.

హర్మూజ్ గుండా వెళ్లే నౌకలకు తక్కువ ధరకే బీమా కల్పిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడమూ మరో కారణం. అవసరమైతే చమురు నౌకలకు అమెరికా నౌకాదళం ఎస్కార్ట్‌గా పంపిస్తామన్నారు.

డాలరుతో రూపాయి విలువ బలోపేతమైంది. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో 92 ఎగువకు చేరిన రూపాయి విలువ మళ్లీ 91.60 స్థాయికి చేరింది. దీనికితోడు రిలయన్స్ వంటి అత్యధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచింది. క్రూడాయిల్ ధరల పెరుగుదల వల్ల (విండ్‌ఫాల్ ట్యాక్స్ విధించకపోతే) రిలయన్స్ కంపెనీ లాభపడుతుందన్న జెఫ్రీచ్ నివేదిక కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
29-7-2026

## స్వయం ఉపాధి దిశగా అడుగు

– సూగురులో మహిళలకు కుట్టు శిక్షణ ప్రారంభం



**పెబ్బేరు (సింగిడి):** మహిళా సాధికారతకు దోహదం చేయాలనే లక్ష్యంతో సూగురు గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, ఆత్మనిర్భర్ గ్రామ నిర్మాణానికి పునాది వేయడం అని నిర్వాహకులు తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు చేతి వృత్తిని అభ్యసించి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఇది ఒక కొత్త దారి. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలి" అని సూచించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూగురు గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత విద్యార్థులకు అవగాహన



**మహాదేవపూర్ (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు మహాదేవపూర్ ఎస్సై లు పవన్ కుమార్, సాయి శశాంక్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకూడదని, రోడ్డును సురక్షితంగా దాటే విధానంపై వారికి వివరించారు. ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై తమ యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా లేఖలు రాయించి లేఖలను విద్యార్థులచే పోస్ట్ ద్వారా వారి తల్లిదండ్రులకు పంపించారు. విద్యార్థుల్లోనే కాకుండా వారి కుటుంబ సభ్యుల్లో కూడా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే తమ లక్ష్యమని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల తో పాటు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కోదాడ,(సింగిడి):** కోదాడ మండలం దొరకుంటకు చెందిన బాసబోయిన లక్ష్మమ్మకు రూ.32,000, బరపటి కాంతారావుకు రూ.60,000, ముత్తినేని స్వాతికి రూ.30,000, సైదమ్మకు రూ.15,000 మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ సురేశ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను బుధవారం అందజేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహా యం పేద ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని సర్పంచ్ తెలిపారు.

### పేదలకు అన్నదానం..

## గ్రామంలో సేవా కార్యక్రమం



**కోదాడ,(సింగిడి):** అంబేద్కర్ జయంతి సందర్భంగా లక్కవరం గ్రామంలో అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ దేవరపల్లి లక్ష్మా రెడ్డి, మాజీ సర్పంచ్ కూరపాటి భూపతి, మాజీ ఉప సర్పంచ్ కబీర్ సాహెబ్, అధ్యక్షులు కర్నాటి లచ్చిరెడ్డి, అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే కేపీ.



**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీపీవో అధికారిణి రేణుక ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ లోని దాదాపు 190 మంది అంగన్ వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు స్వయం సమర్థులుగా, ఆత్మవిశ్వాసంతో జీవించాలి

### చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. ట్రై సైకిల్ పంపిణీ చేసిన యంపి




**ఎల్ బినగర్, (సింగిడి):** పధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి, సంకల్పబలం వల్లే నేడు దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ మాత్రమే కాకుండా, వారికి గౌరవప్రదమైన జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించబడుతున్నాయని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని జిల్లా డిసేబులిటీ సెంటర్‌కు విచ్చేసి, ఆర్టిఫిషల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏఎల్ఐఎంసీఓ ద్వారా వికలాంగులకు సహాయక పరికరాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పీఎం నరేంద్ర మోడీ వివిధ ఇండస్ట్రీస్, కంపెనీలలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఆయన చొరవతోనే సాధ్యమైందన్నారు. "దివ్యాంగులు స్వయం సమర్థులుగా, ఆత్మ విశ్వాసంతో జీవించాలి" అనే ఆయన దృష్టి కోణం సమాజంలో సానుకూల మార్పు తీసుకువస్తోందని, ఇలాంటి గొప్ప సంకల్పంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈడి పియుష్



మిట్టల్, కందుకూరు డివిజన్ ఆర్డిఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి,డిఎంహెచ్ఓ డాక్టర్ గీత,నోడల్ ఆఫీసర్ పి. రమేష్, తహసీల్దార్ పి. వేణుగోపాల్, మాజీ కార్పొరేటర్లు ఆకుల శ్రీవాణి, రాధా ధీరజ్ రెడ్డి, బీజేపీ నాయకులు అంజన్ కుమార్, కబీర్ దాస్,నర్సింహా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర మున్సిపాలిటీలో పరిస్థితులు దారుణం..!

### బాధితుల మొర ఆలకించే అధికారులే కరువు...

### సారు... మా మొర గోడలతో చెప్పుకోవాలా... కుర్చీల్లో అధికారులే ఎవరూ లేరు... ఎటు చూసినా ఖాళీ








**కీసర, (సింగిడి):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన కీసర మున్సిపాలిటీకి ఇప్పటికే 3 నెలలు గడిచినా, ఇప్పటికీ సమాచార హక్కు చట్టం (RTI) బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా అనుమానాస్పదంగా ఉంది, మున్సిపాలిటీ కార్యాలయంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి చూద్దాం...

**ఉదయం 11:30--12 వరకు కూడా అధికారులు రారు...**

**ప్రజలు సమస్యలతో వచ్చినా సరైన స్పందన లేదు...**

కమిషనర్ గారు వారంలో 2 రోజులు మాత్రమే కీసరలో ఉంటారు...
పని ఉంటే సిద్దిపేటకి వెళ్లి కలవండి" అని చెప్పడం మరింత విచిత్రం...ప్రజల పరిస్థితి అయోమయం..ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు లేవు, ఇప్పుడు అధికారులు అందుబాటులో లేక ప్రజలు తిరుగుతున్నారు. =×(సమాచార హక్కు చట్టం) బోర్డు ఎందుకు పెట్టడం లేదు?
అధికారులు సమయానికి ఎందుకు రావడం లేదు?
ప్రజల కోసం ఉన్న మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో లేకపోతే ఉపయోగమేంటి? ఇది ప్రజల సమస్య... ప్రతి ఒక్క అధికారులు స్పందించాలని..
సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, కీసర మున్సిపాలిటీని సరిదిద్దాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ కొరత లేదు: కలెక్టర్ ప్రావీణ్య

### నేరుగా ఇంటి వద్దకే గ్యాస్ సరఫరా

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**సంగారెడ్డి ప్రతినిధి, (సింగిడి):** సంగారెడ్డి జిల్లాలో ఎల్పీజీ వంట గ్యాస్ కొరత ఏమాత్రం లేదని, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం కలగకుండా గ్యాస్ సిలిండర్లను నేరుగా ఇంటి వద్దకే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురితో కలిసి జిల్లా స్థాయి ఎల్పీజీ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాలు, పోలీస్ శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో కలిసి జిల్లాలోని ప్రస్తుత గ్యాస్ నిల్వలు, సరఫరా తీరుపై క్షుణ్ణంగా చర్చించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని తేల్చి చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు డిమాండ్‌కు అనుగుణంగా సరిపడా స్టాక్‌ను నిర్వహించడమే కాకుండా, ముందస్తు జాగ్రత్తగా అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వినియోగదారులు చేసుకున్న బుకింగ్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో డెలివరీ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని



కలెక్టర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలకు పాల్పడినా లేదా అనవసరంగా నిల్వలు పెట్టి కృత్రిమ కొరత సృష్టించినా విజిలెన్స్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతరం తనిఖీలు చేస్తూ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డి.ఎం.సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, ఇన్చార్జ్ జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, రవాణా శాఖ అధికారిణి అరుణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, డి.ఎల్.ఎం.ఓ అనిల్ కుమార్, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పి.ప్రతాప్ రెడ్డి, జె. మురళీధర్ రెడ్డి, వై. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు... పేదల సంక్షేమానికి హేతువులు.

### కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్

**జవహర్ నగర్, (సింగిడి):** : ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు పేదల సంక్షేమానికి హేతువులని, ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తువులు ప్రభుత్వ ధరలకే చౌకగా అందించేందుకు వెలసిన దుకాణాలని కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలలో నూతన చౌక ధరల దుకాణాన్ని బుధవారం కాప్రాసిల్దార్ బైరెడ్డి రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మొదలుపెట్టిందని, పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం పేద ప్రజలు ఎక్కువగా నివసించే జవహర్ నగర్ ప్రాంతంలో నూతన చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు నిత్యావసర వస్తువులైన బియ్యం, పప్పులు, నూనెలు, తదితర అపరాలను చౌక ధరలకు అందించే ప్రభుత్వ ఉద్దేశం స్లాగనీయమన్నారు. జవహర్ నగర్ లోని జనాభాకు అనుకూలంగా నూతన చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించామని తద్వారా, ప్రజల నిత్యావసరాలను తీర్చడంలో చౌక ధరల దుకాణాల పాత్ర ఘనమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జిల్లా చౌక ధరల దుకాణ సంఘం అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా, జవహర్ నగర్



అధ్యక్షుడు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, యూత్ అధ్యక్షులు మాట్ల వినయ్, సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, భాస్కర్, అజయ్, సూరజ్ పాషా, రజిత గోపాల్, షర్మిల, టి. కాలేశా, మంజుల, సాయి ,బస్తీ వాసులు సలీం, సయ్యద్, మధు, మనిష్, ఓం ప్రకాష్ ,బన్నీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మహాసమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించిన సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్

**మునుగోడు,(సింగిడి):** మునుగోడు నియోజకవర్గం,మర్రిగూడ మండల కేంద్రంలో ఏప్రిల్ 21 న జరిగే హిందూ మహాసమ్మేళనం పోస్టర్ ని గ్రామ సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ ఆస్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు లోక వెంకట్ సాయినాథ్ శర్మ మాట్లాడుతూ, హిందూ సనాతన ధర్మం ని కాపాడాలి అని హిందువులంతా ఐకమత్యంతో ఉండి మాతృభూమి పై ఉన్న దేవాలయాల్లో జరుగుతున్న దాడులను అరికట్టాలని అన్నారు. అలాగే ఊర్లలో గుడి బాగుంటేనే ఊరు బాగుంటుందని ఆయన తెలిపారు.హైందవ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పై ఉందని తెలియజేశారు. హిందువులంతా కలిసి ఈనెల 21న జరగబోయే హిందూ మహాసమ్మేళనకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గడపలోనే కులం గడప దాటితే హిందువులమనే నినాదంతో ముందుకు సాగి మండలంలోని ప్రతి గడప నుండి హిందువులు ఈ సమ్మేళనానికి రావాలని ఇది ఆహ్వానంగా స్వీకరించి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మకొండ విఠల్ రెడ్డి. విజయ



రామారావు. నల్ల యాదయ్య, మాస చంద్రశేఖర్, కోలుకులపల్లి యాదయ్య, పగడాల లింగయ్య, రఘు, పందుల రాములు, రాజేందర్ నాయక్, రఘు రాములు, చెరుకు శ్రీరామ్, గ్యార గోపాల్, పసగంటి రవి, హిందూ సమ్మేళ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో అగ్ని భద్రత వారోత్సవాలు



**కోదాడ,(సింగిడి):** కోదాడ బస్టాండ్ ఆవరణంలో అగ్ని భద్రత వారోత్సవాలు--2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి కే. బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు, సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలను వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఫైర్ సిబ్బంది, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం. శ్రీనివాసరావు, ఆర్. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

### సదాశివపేటలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



**సంగారెడ్డి,(సింగిడి):** : సదాశివపేట పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలు అత్యంత ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం నాడు స్థానిక మార్కెట్ యార్డ్, బస్టాండ్ పరిసరాల్లో ప్రజలకు అగ్నిప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించారు. అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అటువంటి సమయాల్లో ప్రజలు భయాందోళనకు గురికాకుండా చాకచక్యంగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలు, మంటలను అదుపు చేసే విధానాలను సిబ్బందితో కలిసి ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు. గ్యాస్ లీకేజీలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి సమయాల్లో అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నరేష్ రెడ్డి, మున్నాఫ్, తయాబ్, నవీన్ కుమార్, హైమద్, రవీందర్, చైతన్యకుమార్ తదితరులు పాల్గొని ప్రజలకు తగు సూచనలు చేశారు. స్థానిక వ్యాపారులు, ప్రయాణికులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా గమనించి, ప్రమాదాల పట్ల అవగాహన పెంపొందించుకున్నారు.

## రాష్ట్ర స్థాయి అడ్మిషన్ టెస్ట్‌కు అర్హత సాధించిన మూడవత్ విజయ్



**అమరచింత,(సింగిడి):** వనపర్తి జిల్లా అమరచింత మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తూక్యా నాయక్ తాండ లో 3వ తరగతి చదువుతున్న మూడవత్ విజయ్ కుమార్ రాష్ట్రస్థాయి క్రీడలు ఎంపికకు అర్హత సాధించినట్లు హెచ్ఎం అనిల్ బుధవారం తెలిపారు. తెలంగాణ క్రీడా పాఠశాలలో ఎంపిక కొరకు నిర్వహించిన అమరచింత మండల జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ఏప్రిల్ 30 వ తేదీన హకీమ్ పేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని సర్పంచ్ కృష్ణ నాయక్ గ్రామ పెద్దలు అభినందించినట్లు హెడ్మాస్టర్ తెలిపారు.

## పెబ్బేరులో హిందూ సమ్మేళనం



**పెబ్బేరు, (సింగిడి):** వనపర్తి జిల్లా పెబ్బేరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రేపు హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం రేపు సాయంత్రం 4 గంటలకు పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయం ప్రాంగణంలో జరగనుంది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కమలనంద భారతి స్వామీజీ పీఠాధిపతులు హాజరుకానుండగా, ముఖ్య వక్తగా పత్తికొండ రాము పాల్గొని ప్రసంగించనున్నారు. అదనంగా పలువురు ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, దేశభక్తి వంటి అంశాలపై ప్రసంగాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హిందూ సమాజానికి చెందిన వారు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## స్వర్గీయ అనసూయమ్మ కు మహేందర్ యాదవ్ ఘన నివాళి



**ఎల్ బినగర్, (సింగిడి):** : పీసీసీ క్యాంపెన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ ఎల్ బీ నగర్ మధు యాష్కీ గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకల్లోతెలంగాణ పిసిసి క్యాంపెనింగ్ కమిటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ దాము మహేందర్ యాదవ్ పాల్గొని అనసూయమ్మ చిత్ర పటానికి నివాళిలు అర్పించారు.

## మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది మృతి



**చేగుంట, (సింగిడి):** మాసాయిపేట గ్రామానికి చెందిన వల్లపు యాదగిరి తండ్రి లింగం వయస్సు 41 సంవత్సరములు, వృత్తి కూలి పని, గత కొద్ది రోజుల నుండి మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి, చెంది, తన అక్క ఇంట్లో చీరతో ఉరివేసుకొని, ఆత్మహత్య చేసుకున్నాడు, మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు సంతానము కలరు. ఇట్టి విషయములో మృతుని భార్య వల్లపు అనిత, ఫిర్యాదు మేరకు, కేసు నమోదు, చేసుకొని, దర్యాప్తు ప్రారంభించినది అని తెలిపారు.

## అమరచింతలో ఎస్‌బిఐ ఏర్పాటుకు అధికారుల సర్వే

**అమరచింత, (సింగిడి):** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంకు ఏర్పాటు కోసంఅధికారులు గురువారం సర్వే నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ బి ఓ కామేష్, ఆత్మకూరు ఎస్. బి. ఐ. మేనేజర్ శ్రీనివాసులు అమరచింత యూనియన్‌బ్యాంక్ మేనేజర్ రామకృష్ణతో బ్యాంకు ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ అమరచింతలో ఏడురైస్ మిల్లులు, మూడు పెట్రోల్ బంకులు 20,000 జనాభా ఉందని ఎస్బిఐ బ్యాంకుఏర్పాటు చేయడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అనంతరం స్థానికుల తోకలిసి అధికారులు మాదన్న కాంప్లెక్స్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మరచింత స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో రెండు ప్రత్యేక బృందాల ఏర్పాటు.

### వేగవంతమైన గాలింపు చర్యలతో విద్యార్థిని సురక్షితంగా గుర్తించిన పోలీసు బృందం.

### అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర.



**కామారెడ్డి రూరల్ (సింగిడి):** కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నుండి కనిపించకుండా పోయిన విద్యార్థిని భిక్నూర్ పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. గురువారం రోజు అనగా 16.07.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 12.00 గంటలకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల,భిక్నూర్ ప్రిన్సిపాల్ శ్రీ సాబావత్ రఘు గారు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి కమ్మరిపల్లి రుత్విక్,తండ్రి రాజు,వయస్సు 10 సంవత్సరాలు,నివాసం పెద్దమల్లారెడ్డి గ్రామం,భిక్నూర్ మండలం, ఉదయం ప్రార్థన కార్యక్రమం అనంతరం సుమారు 9.15 గంటల సమయంలో కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదు చేశారు. విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ జె.నరేష్ వెంటనే రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థి ఆచూకీ కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. పాఠశాల పరిసర ప్రాంతాలు,సమీప గ్రామాలు,ప్రధాన రహదారులు,బస్ స్టాండ్లు మరియు ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు సమన్వయంతో గాలింపు నిర్వహించాయి. భిక్నూర్ పోలీసుల వేగవంతమైన చర్యల ఫలితంగా విద్యార్థి కనిపించకుండా పోయిన విషయం తెలిసిన రెండు గంటల వ్యవధిలోనే బాలుడిని గుర్తించి సురక్షితంగా రక్షించి,అనంతరం అతని తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు. విద్యార్థిని అత్యంత వేగంగా గుర్తించి సురక్షితంగా రక్షించిన భిక్నూర్ పోలీసు బృందం పనితీరును జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మరియు కామారెడ్డి డీఎస్పీ ఎస్.మధుసూదన్ అభినందించారు. ఈ సందర్భంగా భిక్నూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలు లేదా కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయిన సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తక్షణ సమాచారం అందితే పోలీసులు వేగవంతమైన చర్యలు తీసుకుని వ్యక్తులను సురక్షితంగా గుర్తించే అవకాశం మరింత పెరుగుతుందని తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్ల అభ్యర్థులకు వెరిఫికేషన్‌కు అవకాశం



**చింతపల్లి, (సింగిడి):** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా తాత్కాలిక ఎంపిక జాబితాలో చోటు దక్కించుకున్న అభ్యర్థులకు మరో అవకాశం కల్పించినట్లు సిడిపిఓ సక్కుబాయి తెలిపారు. ఈ మేరకు జూలై 14న ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించగా, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేకపోయిన అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. అలాంటి అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జూలై 18, 2026న వెరిఫికేషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె సూచించారు. నిర్ణీత తేదీన వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని, అనంతరం ఈ ప్రక్రియకు అవకాశం ఉండకపోవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## శంకరమ్మ పీఎస్‌గా శివ వాత్సల్య నియామకం



**చింతపల్లి, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన విషయం తెలిసిందే. శ్రీకాంతాచారి త్యాగాన్ని స్మరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం పట్ల గర్వంగా ఉన్నదని రుద్ర ఫౌండేషన్ చైర్మన్ శివ వాత్సల్య అన్నారు. మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం శివ వాత్సల్య మాట్లాడుతూ తాను శంకరమ్మ పిఎస్ గా చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. మహిళల సమస్యలు ఏవైనా ఉంటే శంకరమ్మ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## "తెలంగాణకు ఖేలో ఇండియా గేమ్స్.. క్రీడా చరిత్రలో స్వర్ణాధ్యాయం"


### జిల్లా సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్...



**సుల్తానాబాద్, (సింగిడి):**: 8వ ఖేలో ఇండియా గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం దక్కడం రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా క్రీడాకా రుల కు ఎంతో గర్వకారణమని ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రట రీ కనుకుంట్ల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా సుల్తానాబా ద్‌లో నిర్వహించిన కార్య క్రమంలో ఆ యన మాట్లాడుతూ, తెలంగాణ యువత తమ ప్రతిభను జాతీయ స్థాయి లో చాటుకునేందుకు ఇది అరుదైన అవకాశమని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం క్రీడల అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడాకారులకు ఆధునిక మౌలిక సదుపా యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, ఖేలో ఇండియా ఖో–ఖో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, సెక్రటరీ ప్రణయ్, పీడీ వెంకటేష్, సీనియర్ క్రీడా కారులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన రక్తవ్యాధిపై విజయం.

### 15 ఏళ్ల బాలిక ప్రాణాలు కాపాడిన యశోద వైద్యులు




**కరీంనగర్, (సింగిడి):** అత్యంత అరుదైన, ప్రాణాంతకమైన రక్త సంబంధిత వ్యాధి థ్రోంబోటిక్, థ్రోంబోసైటోపెనిక్ పర్పురా (టీటీపీ)తో బాధపడుతున్న 15 ఏళ్ల బాలికకు సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. ఈ వివరాలను కరీంనగర్ యశోద బ్రాంచ్ లో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సోమాజిగూడ యశోద అస్పత్రి వైద్యులు హెమటో, ఆంకాలజీ, బోన్ మ్యారో మార్పిడి నిపుణుడు డాక్టర్ కరణం అశోక్ కుమార్ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబం కు చెందిన ధర్మపురి వాస్తవ్యులు లక్ష్మణ్ కూతురు నిషిత మొదట జగిత్యాల లలో వైద్యం తీసుకోని ప్లేట్ లెట్స్ పడిపోవడం తో సోమాజిగూడ యశోద అస్పత్రి కి తరలించగా ట్రీట్మెంట్ తీసుకొన్నది,తీవ్రమైన జ్వరం, రక్తహీనత, రక్తస్రావంతో బాధపడుతున్న బాలికను ముందుగా మరో ఆసుపత్రిలో చికిత్స చేసినప్పటికీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ బహుళ విభాగాల వైద్య నిపుణులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి టీటీపీగా నిర్ధారించారు. వెంటనే వైద్య అత్యవసర విభాగంలో చేర్చి తాజా ఘనీభవించిన ప్లాస్మా ఎక్కించడం, వెంటిలేటర్ సహాయంతో చికిత్స ప్రారంభించారు. హెమటాలజీ నిపుణులు నిర్వహించిన చికిత్సా ప్లాస్మా మార్పిడి (థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్) తో బాలిక ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది. రెండు సెషన్లలోనే పరిస్థితి స్థిరపడటంతో వెంటిలేటర్ తొలగించారు. ప్లేట్‌లెట్ల సంఖ్య సాధారణ స్థాయికి చేరిన అనంతరం కొద్ది వారాల పరిశీలన తర్వాత పూర్తిగా కోలుకున్న ఆమెను డిశ్చార్జ్ చేశారు, తగ్గని జ్వరం, వేగంగా తగ్గుతున్న ప్లేట్‌లెట్లను సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా నిర్లక్ష్యం చేయరాదని, టీటీపీ వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వ్యాధి నిర్ధారణ చేసి ప్లాస్మా మార్పిడి చికిత్స అందించడం ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. క్లిష్టమైన రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో సమస్యలు, చిన్నారుల క్యాన్సర్ అత్యవసర పరిస్థితులకు యశోద ఆసుపత్రిలోని అత్యాధునిక బోన్ మ్యారో మార్పిడి విభాగం 24 గంటల నిపుణుల వైద్య సేవలకు సిద్ధంగా ఉందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ విలేకరుల సమావేశం లో యశోద బ్రాంచ్ మేనేజర్ సుధీర్ రెడ్డి, పొన్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అప్రమత్తతతో పాటు క్రమశిక్షణ పాటించాలి

### పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

### సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలి

### చేగుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,





**వెల్దుర్తి (సింగిడి):** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, గురువారం నాడు సాయంత్రం చేగుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, రిసెప్షన్ విధులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నాణ్యతతో, వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు సేకరించి చట్టబద్ధంగా దర్యాప్తు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ విధులను పరిశీలించిన ఎస్పీ, స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, చట్టప్రకారం సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ, రాత్రి గస్తీని మరింత పటిష్ఠం చేయాలని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత పెంచాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే స్వీకరించి, చట్టప్రకారం పారదర్శకంగా విచారణ నిర్వహించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐలు రాజా శేఖర్ రెడ్డి, సైదా, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

### కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్





**వెల్దుర్తి, (సింగిడి):** గురువారం నాడు నేడు మేడ్చల్ పట్టణంలో వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి గార్లు పాల్గొనారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు స్వరూప నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానికులు తదితరులు పాల్గొనారు..

## కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం.

### రూ. 109 లక్షలతో రెండు డివిజన్లలో రహదారులు,

### డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన. కేంద్ర నిధులతో నగర రూపురేఖలు మారనున్నాయని వెల్లడి

### కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, కేంద్రం నుంచి భారీ నిధులు తీసుకువచ్చి నగరంతో పాటు మొత్తం పార్లమెంట్ పరిధిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కృషి చేస్తున్నట్లు తెలిపారు.
కరీంనగర్ పర్యటనలో భాగంగా మంత్రి బండి సంజయ్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి 36వ డివిజన్ మారుతీనగర్‌లో రూ. 60 లక్షలు, 27వ డివిజన్ శివాజీనగర్‌లో రూ. 49 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ రహదారులు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ, అమృత్–1, అమృత్–2, పట్టణాభివృద్ధి నిధులు, తాజాగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా కరీంనగర్‌కు భారీగా కేంద్ర నిధులు మంజూ–రయ్యాయని తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద వచ్చిన రూ. 840 కోట్లతో నమూనా రహదారులు, పాదచారుల వంతెనలు, ఆకాశ నడక మార్గాలు, పర్యావరణహిత రవాణా సౌకర్యాలు, శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలో సిమెంట్ కాంక్రీట్ రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గత ఏడు సంవత్సరాలుగా ఎంపీగా కరీంనగర్ అభివృద్ధికి రూ. 22 వేల కోట్లకు పైగా కేంద్ర నిధులు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సాతవాహన విశ్వవిద్యాలయానికి 12–బి హోదా, న్యాయ కళాశాల మంజూరు, ఎస్సార్ఆర్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా, తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి, క్రీడా మౌలిక వసతులు, ప్రభుత్వ ఆసుపత్రులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో ఆధునిక పరికరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు.
అలాగే ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు గతంలో 20 వేల సైకిళ్లు పంపిణీ చేశామని, ఈ ఏడాది కూడా మరో 20 వేల సైకిళ్లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కేంద్ర నిధులు తీసుకువచ్చి కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ప్రతి గురువారం నాడు సాయిబాబా దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

### మొదట్లో ఐదు రకాల కూరగాయల భోజనం సన్న బియ్యం?


### నాడు తగ్గుతున్న వంటకాలు భోజనం దొడ్డు బియ్యం?





**వెల్దుర్తిమాసాయిపేట, (సింగిడి):** మాసాయిపేట మండలంకేంద్రంలోన శ్రీనివాస్ నగర్ కాలనీ లోని ప్రతి గురువారం సాయిబాబా దేవాలయంలో సాయిబాబాకు అభిషేకం చేస్తూ వస్త్రాలు ధరించి భక్తుల నుంచి హారతులు పట్టిస్తారు అదేవిధంగా భక్తులు పాటలు కీర్తనలతో సాయిబాబాను ఆనందపరుస్తారు అనంతరం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు భక్తులు ఆలయాన్ని శుభ్రపరుస్తారు అనంతరం దేవాలయంలో సందర్శించి వారి కోరికల మేరకు ఆలయంలో విశ్రాంతి తీసుకుని 12:30 వరకు పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ప్రతి గురువారం నాడు సాయిబాబా పేరు మీద అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని సాయిబాబా దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు అన్నారు వందల సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు, పాదచారులు, ఇతర పనుల మీద మండలంకు పలు గ్రామ ప్రజలు పనుల మీద వచ్చిన వారు కూడా సాయిబాబా ప్రసాదం స్వీకరిస్తారు అలాగె భోజనాల్లో కూడా పాల్గొంటారు అన్ని సాయిరాం భక్తుడు నారాయణ చారి పేర్కొన్నారు అనంతరం ఇతర గ్రామాల సాయిబాబా భక్తులు స్థానిక గ్రామ భక్తులు గతంలో ఐదు రకాల కూరగాయలు తోపాటు సన్న బియ్యం తో అన్నదానం ఏర్పాటు చేశారు. తగ్గుతూ తగ్గుతూ ఇప్పట్లో రేషన్ దుకాణంలో వచ్చిన దొడ్డు బియ్యం తో అన్నదానం నిర్వహిస్తున్నారు అదేవిధంగా ఐదు రకాల పండ్లు పంపిణీ చేసేవారు అని అన్నారు ఇప్పట్లో ఏమీ కనబడడం లేదని సాయిబాబా భక్తులు విచారం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చెట్లా తిమ్మాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, నారాయణ చారి, గుర్రం నాగరాజు, టెంట్ హౌస్ బిక్షపతి, రేపల్లె ఆంజనేయులు, పూజారి తదితరులు పాల్గొన్నారు.

## పుల్ల శ్రీనివాస్‌కు సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**భీమదేవరపల్లి (సింగిడి):**: కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్‌గా నియమితులైన పుల్ల శ్రీనివాస్‌కు భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాల ప్రచారంలో స్టడీ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పుల్ల శ్రీనివాస్ జాయింట్ డైరెక్టర్‌గా నియమితులవడం గర్వకారణమని, ఆయన నాయకత్వంలో మరిన్ని పరిశోధనలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, భీమదేవరపల్లి మండల నాయకుడు వేల్పుల ప్రశాంత్ తదితరులు పాల్గొని పుల్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## దంతం మింగి నాలుగేళ్లుగా నరకం..

### తొలగించిన మెడికవర్ వైద్యులు



**రాజేంద్రనగర్, (సింగిడి):** నాలుగేళ్లుగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో నరకం చూస్తున్న ఒక రోగికి హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు శాశ్వత పరిష్కారం చూపారు. గురువారం మీడియా సమావేశంలో డాక్టర్ యశస్విని మాట్లాడుతూ అత్యాధునిక 'ఫ్లెక్సిబుల్ బ్రోంకోస్కోపీ' విధానం ద్వారా ఊపిరితిత్తుల్లో ఇరుక్కుపోయిన దంతాన్ని, దాని డెంటల్ ఫిక్సర్‌ను విజయవంతంగా తొలగించి అరుదైన విజయాన్ని సాధించామన్నారు.

**సమస్యేంటో తెలియక నాలుగేళ్ల నరకం**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి చెందిన సత్యం (60) అనే వ్యక్తి గత నాలుగేళ్లుగా తీవ్రమైన దగ్గు, న్యుమోనియా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఖమ్మం, విజయవాడల్లోని పలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా ఫలితం లేకపోయింది. కొందరు వైద్యులు దీన్ని సాధారణ న్యుమోనియాగా భావిస్తే, మరికొందరు క్షయవ్యాధి గా అనుమానించి మందులు వాడారు. అయినా ఆరోగ్యం క్షీణించడంతో ఆయన మెడికవర్ ఆసుపత్రిని ఆశ్రయించారు.

హిస్టరీ అడిగితే బయటపడ్డ నిజం!

మెడికవర్ పల్మనాలజీ కన్సల్టెంట్ డాక్టర్ యశస్విని రోగి వైద్య చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న సమయంలో.. కొన్ని ఏళ్ల క్రితం తన పన్నుతో పాటు దాన్ని బిగించే డెంటల్ ఫిక్సర్ పొరపాటున లోపలికి వెళ్లిన విషయాన్ని రోగి గుర్తుచేసుకున్నారు. వెంటనే అలర్ట్ అయిన వైద్యులు సీటీ ఛాతీ స్కాన్ చేయగా, కుడి ప్రధాన శ్వాసనాళంలో ఆ దంతం ఇరుక్కుపోయినట్లు గుర్తించారు.

అత్యాధునిక చికిత్సతో ఉపశమనం

వైద్య బృందం ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'డోర్మియా బాస్కెట్' సహాయంతో ఫ్లెక్సిబుల్ బ్రోంకోస్కోపీ నిర్వహించి, ఊపిరితిత్తుల్లోని దంతాన్ని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం ఇన్ఫెక్షన్ వల్ల పేరుకుపోయిన స్రావాలను క్లీన్ చేయడంతో రోగికి తక్షణ ఉపశమనం లభించింది. "మందులకు లొంగని న్యుమోనియా కేసుల్లో ఇలాంటి విదేశీ పదార్థాలు లోపలికి వెళ్లాయేమో అనే కోణంలోనూ ఆలోచించాలి. రోగి ఇచ్చిన పాత సమాచారం వల్లే అసలు కారణాన్ని గుర్తించి ప్రాణాపాయం తప్పించగలిగాం."

– డాక్టర్ యశస్విని, పల్మనాలజీ కన్సల్టెంట్

ఈ క్లిష్టమైన ప్రక్రియను విజయవంతం చేసిన పల్మనాలజీ, రేడియాలజీ, అనస్థీషియా విభాగాల వైద్యులను, సిబ్బందిని సెంటర్ హెడ్ స్వరూప్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ అభినందించారు. నాలుగేళ్ల వేదన నుంచి తనకు విముక్తి కలిగించిన మెడికవర్ వైద్య బృందానికి రోగి సత్యం కృతజ్ఞతలు తెలిపారు

## మూసి బాధితులతో అధికారుల సమావేశం.



**రాజేంద్రనగర్, (సింగిడి):** మూసి అభివృద్ధికీ కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు మూసి అభివృద్ధి కోసం పనులను చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా రైతుల నుంచి భూసేకరణను చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. గురువారం రాజేంద్రనగర్ మండలం పరిధిలోని హైదర్గూడా గ్రామానికి చెందిన భూములను సేకరించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం భూ బాధితులతో ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీవో శ్రీధర్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ బొమ్మ రాములు సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వం చెల్లించే పరిహారం గురించి వివరించారు. వీటిపై తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు.

## ఎస్సైల బదిలీలు.. భిక్కనూర్‌కు అనిల్, రాజంపేటకు అంజనేయులు





**భిక్కనూర్, (సింగిడి):** పోలీస్ శాఖలో జరిగిన బదిలీల్లో భాగంగా భిక్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై అంజనేయులు రాజంపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌ను భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భిక్కనూర్‌లో ఎస్సైగా సేవలందించిన అంజనేయులు విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజలతో సత్సంబంధాలు, శాంతిభద్రతల పరిరక్షణలో విశేషంగా కృషి చేశారు. వివిధ కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణతో పాటు ప్రజలకు సత్వర పోలీసు సేవలు అందిస్తూ తనదైన ముద్ర వేశారు. త్వరలోనే ఇద్దరూ తమ కొత్త స్థానాల్లో విధుల్లో చేరనున్నారు.

## వర్షాల కోసం, చామనపల్లిలో వరద పాశం.



**ధర్మారం (సింగిడి):** మండలంలోని చామనపల్లి గ్రామంలో ఈరోజు గ్రామస్తులంతా సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో సకాలంలో వర్షాలు కురువక రైతులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఆ గ్రామంలో ఉన్న ఆనవాయితీ ప్రకారం గ్రామ శివారులో గల పాండవుల గుట్టపై కొలువుదీరిన పంచ పాండవుల దోన ఎంతో పవిత్రమైనదని, ఆ దోనలో ఎప్పటికీ నీళ్లు ఉండేవని అలాగే ఉండాలని పంచ పాండవులకు గ్రామస్తులంతా మొక్కులు చెల్లించుకుని వరద పాశం పోశారు సకాలంలో ఇప్పటికైనా వర్షాలు కురిసి గ్రామం సుభిక్షంగా ఉండాలని సర్పంచ్ రేవతి నాగరాజు గ్రామస్తుల తరఫున వేడుకుని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగుళ్ల రవళి కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుందరగిరి చందు మంతన జలంధర్ రావు పాలమాకుల లక్ష్మి ప్రేమలత మందపల్లి సరళ దాసరి సుష్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్
# టోర్నమెంట్ విజేత మార్వెల్ టీమ్
### బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ7 మున్సిపాలిటీ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ యూత్ నిర్వహించిన టోర్నమెంట్ నిన్న రాత్రి ముగిసింది అందులో పాల్గొన్న టీములలో మొదటి బహుమతి మార్వెల్ టీమ్ ,అచ్చంపేట వారు గెలిచారు.జరెండవ బహుమతి ,తమిళనాడు మూడవ బహుమతి ,గంగావతి కర్ణాటక నాలుగో బహుమతి గెలుపొందారు గెలుపొందిన టీములకు 16 వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి ,15 వార్డ్ కౌన్సిలర్ సులోచనమ్మ రవీందర్, కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు, మాజీ కౌన్సిలర్లు రాజు నారాయణ, రాణమ్మ ,దేవేందర్, చేతుల మీదుగా బహుమతిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జోగులంబ గద్వాల జిల్లా ఎర్రబెల్లి మండలంలో చారిటబుల్ సొసైటీ ఆఫ్ పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తా గద్వాల్ రోడ్ యూనియన్ బ్యాంకు ముందు గురువారం చలివేంద్రాన్ని మాస్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ఎర్రబెల్లి చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. తమ వంతు బాధ్యతగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందండి వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి హనుకు, రెవ. సిహెచ్ కృపాకర్, రెవ పి.చంద్రశేఖర్, రెవ కె.ఎస్.అబ్రహం బిషపు, యమ్ వసంత్ కుమార్ బిషపు, సురేష్ పాస్టర్, ఎల్ ఎస్ పాదం, పాస్టర్ దయాకర్, పాస్టర్ యోహాన్, పాస్టర్ జి. జెర్మియా, జిసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల కడుపు కొట్టొద్దు
### అధికారులను వేడుకుంటున్న కిరాణా షాపు యజమానులు



**ములుగు (సింగిడి):** మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి గుడికి వెళ్లే దారిలో నిత్యము జీవనోపాధి కొరకై కిరాణా షాపులు నడుపుకుంటూ చిరు వ్యాపారస్తులు జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మల్లూరు గ్రామపంచాయతీ అధికారులు కిరాణా షాపు దారుల గోడు వినకుండా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని దుకాణదారులు వాపోతున్నారు. సుప్రీంకోర్టులో మంగపేట మండల గిరిజనులు,గిరిజనేతరుల సంబంధిం చిన కేసు స్టే ఉండగా ఎటువంటి వేలం పాటలు నిర్వహించకూడదు కానీ కోర్టు నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీ ఆఫీస్ నందు గ్రామంలోని మెజార్టీ ప్రజల ఆమోదంతో కాకుండా కావాలని అక్కసు తో పదుల సంఖ్య కూడా ప్రజలు లేని సమావేశం ఏర్పరచుకొని గ్రామంలో బహిరంగ కొబ్బరికాయల వేలం పాట నిర్వర్తించి కొన్ని సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకొనేటువంటి కిరాణా షాప్‌లలో కొబ్బరికా యలు అమ్మకూ డదని నోటిసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నా రు. ఈ కిరాణా షాపు యజమానులు గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన సిస్తులు, ట్రేడ్ లైసెన్సులు అప్ టు డేట్ ఎప్పటికప్పుడు చెల్లిస్తూ ఉండంగా కూడా ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని అక్కడి వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తుల కుటుంబాలను రోడ్డున పడ వేయద్దని వారి గోడును వినిపిస్తున్నారు.(తమ కడుపు కొట్టొద్దని వేడుకుంటున్నారు.

# పేకాట నేపథ్యంలో దళితులపై ఎస్సై దాడి
### స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత
### పెట్రోల్‌తో ఆందోళనకు దిగిన బాధిత బంధువులు
### వెంటనే ఎస్సైను సస్పెండ్ చేయాలనీ డిమాండ్



**దమ్మపేట, (సింగిడి):** వ్యవసాయ పనులు నిమ్మిత్తం వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అమానుషంగా పేకాట కేసులో ఇరికించి ఎస్సై తీవ్రంగా కర్రలతో కొట్టాడని దమ్మపేట పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల బంధువులు బుధవారం పెట్రోల్ బాటిల్ తో ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే మంగళవారం దురదపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నరన్న పక్కా సమాచారం తో స్థానిక ఎస్సై సాయికిషోర్ రెడ్డి సిబ్బంది తో కలిసి పేకాట స్థావరం దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7400 రూపాయలు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసిన విషయం విధితమే. ఇదే విషయం పై బుధవారం దురదపాడు గ్రామానికి చెందిన సుమారు 50 మంది బాధితుల బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ బాటిల్ తో ఆందోళనకి దిగారు. సంబంధం లేని విషయంలో తమ వాళ్ళని ఇరికించి ఎస్సై దుర్భుషలాడుతూ విచక్షణ రహితంగా కొట్టారని తమకు ఆపరేషన్ జరిగిందని బాధితులు చెప్పిన కనికరం చూడకుండా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్సై ను సస్పెండ్ చేయాలనీ లేదంటే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని దాదాపు గంట పాటు రోడ్డుపై బైటాయించారు. ఎస్సై కొట్టలేదని సముదాయించినప్పటికీ బంధువులు వినే పరిస్థితి లేకపోవడంతో వెంటనే స్పందించిన డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ నాగరాజు లు బాధిత కుటుంబాలతో మాట్లాడి ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ఎస్సై తప్పు చేస్తే తగిన చర్యలు తీసుకుంటమని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు
## మెండోరా ఎస్.ఐ. సుహాసిని







**ఆర్మూర్,(సింగిడి):** తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించ వచ్చని అందుకు తానే ఒక ఉదాహరణ అని మెండోరా మండల ఎస్సై, సుహాసిని సూచించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గల పి.ఎం.శ్రీ , ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఇంటరాక్షన్ ఆఫ్ గర్ల్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్" (రోల్ మోడల్‌తో బాలికల ముఖా ముఖి) కార్యక్రమానికి మెండోరా మండల ఎస్సై, సుహాసిని ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కృషి ఉంటే విజయం తథ్యం అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు,ఏ రంగంలోనైనా రాణించగలరని ఎస్సై, సుహాసిని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, ఏ విషయాన్నైనా దృఢంగా నమ్మి కష్టపడితే విజయం వరిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆమె స్పందిస్తూ,పోలీస్ స్టేషన్‌కు మహిళలపై జరుగుతున్న వేధింపులకు సంబంధించి అనేక కేసులు వస్తుంటాయి. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా తమ కాళ్లపై తాము నిలబడగలిగితే, ఇలాంటి సమస్యలు చాలా వరకు తగ్గుతాయి" అని తెలిపారు. ప్రతి అమ్మాయి ఏదైనా ఒక ఉద్యోగం సాధించడం,లేదా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.దపాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ,ప్రతి మనిషికీ ఒక లక్ష్యం ఉండాలని, అయితే ఆ లక్ష్యం సమాజానికి మేలు చేసేలా ఉండాలే తప్ప, పెడదారిన పట్టకూడదని హితవు పలికారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాకుండా, దానిని ఆచరణలో పెట్టినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి. జ్యోతి,తన బాల్యంలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సమిత, ఎస్. శ్రీనివాస్, విజయ్, రాజేందర్, రాజనర్సయ్య, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా భోగ్ భండార్ ...
## లైవ్ రాష్ట్ర సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్






**డోర్నకల్ (సింగిడి):** లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ కుమార్ ఆధ్వర్యం లో మహా భోగ్ భండార్ మరియు జాతి గురువులు మరియు సప్త భవానీ మాతల చిత్ర పటాల ప్రదర్శన పూల దండల అలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.భావసంగ్ మహారాజా మరియు మ్యారామా భవానీ క్షేత్ర మాకుల జాతర మాజీదేవ్ జాతర మజీర్ హాట్ సందర్భముగా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ అధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా లంబాడీల ఐక్య వేదిక కార్యాలయం మరిపెడ బంగ్లా లో జాతి సాధువులు సంతులు బావ లు భగత్ ల చేతుల మీదుగా మహా భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..అలాగే ఐ ర్ టి స్ రిటైర్డ్ అధికారి కస్నా నాయక్ ముఖ్య అతిథిగా జాతి ఆరు గురు గురువులు సప్త భవానీ మాతల చిత్ర పటాల ప్రదర్శన లో భాగముగా వారికి పూల మాలల అలంకరణ చేయడం జరిగింది. కొందరు గిరిజన సమాజానికి వ్యతిరేకులు లంబాడీల ఆత్మగౌరవ సదస్సును అడ్డుకొని నేత్ర ఆనందం పొందిన, అలాగే మాకుల పుణ్యక్షేత్రంలో బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించకుండా పోలీసులతో అడ్డుకొని ఇబ్బందులకు గురిచేసిన, బోగ్ బండార్ ను ఆపకుండా లైవ్ లంబాడీల ఐక్యవేదిక కార్యాలయం ముందు గిరిజన సంత్ సాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఏది ఏమైనప్పటికీ, మాకుల దర్శనానికి వచ్చిన గిరిజన భక్తులందరూ బావ్ సంగ్ బావ్,దండి మ్యారామ యాడీ ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్య క్రమం లో లైవ్ అడ్వకేట్ విభాగ కార్యదర్శి హరి నాయక్,బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్, లాంబాడీల ఐక్య బావోజీ ల సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సీతారామ్ బానోతు,లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జీ బానోతు ప్రవీణ్ నాయక్, బావోజీ ల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ ఆంగోత్, ఖమ్మం జిల్లా బావోజీ ల సంఘ్ అధ్యక్షులు బాలు నాయక్ బోడ, డోర్నకల్ నియోజక వర్గ బావోజీ ల సంఘ్ అధ్యక్షులు వస్య నాయక్, మహబూబాబాద్ నియోజకవర్గం రంజా హర్యావత్, లంబాడీల ఐక్య వేదిక జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు బాసు నాయక్, సేవాలాల్ సేన నియోజక ఇంచార్జీ నరేష్ నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల కార్యదర్శి మోహన్ నాయక్ గూగులోత్,మరిపెడ మండల లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షులు దేవేందర్ నాయక్, జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి భూక్యా గోపి నాయక్, మరిపెడ మండల లైవ్ కార్యదర్శి రాజేష్ నాయక్, లంబాడీల ఐక్య ఉద్యోగ విభాగ నాయకులు దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సి.బి.ఎస్.ఈ ఫలితాల్లో పారమిత విద్యార్థుల అద్భుత ప్రతిభ
### జిల్లాలో తొలి స్థానం, 100 శాతం ఉత్తీర్ణతతో పారమిత పాఠశాలల మెరుగైన ఫలితాలు
### పారమిత విద్య సంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు




**కరీంనగర్, (సింగిడి):** సెంట్రల్ బోర్డు విడుదల చేసిన 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. మొత్తం 500 మార్కులకు 492 మార్కులు సాధించిన చెన్న శ్రీశాంత్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నట్లు ప్రధానోపాధ్యా యులు పి. గోపికృష్ణ తెలిపారు.ఈ పరీక్షలకు హాజరైన 347 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించడం విశేషం. యం. శ్రీ వర్షిణి 487, కె. అగస్త్య 486, యం. పంజ్వాని, గంప సహస్ర, యం. రాహుల్, సి.హెచ్. వెంకట మోక్షిత్ తలో 485, దియా బుల్లాక్ 483, యం. సాయి అక్షర, యం.డి. అబ్దుల్ అరహాన్ లతీఫ్ తలో 481, పి. రిద్ధి 480 మార్కులు సాధించారు. విషయాల వారీగా గణితంలో 3 మంది, ఆంగ్లంలో 2 మంది, తెలుగులో 17 మంది, సామాన్య శాస్త్రంలో 1 విద్యార్థి పూర్తి మార్కులు సాధించగా, సాంఘిక శాస్త్రంలో 4 మంది 99 శాతం మార్కులు పొందారు. పారమిత విద్యాసంస్థల్లో నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇస్తూ, విద్యార్థులను అన్ని రంగాల్లో సమర్థులుగా తీర్చిదిద్దుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సంస్థ అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, రశ్మిత, రాకేష్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, సమన్వయ కర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యాచార నిందితులకు
# కఠిన శిక్షలు విధించాలి
### ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి, (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సామూహిక అత్యాచారం ఘటనపై ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా డ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగం పెరగడం, అలాగే బెల్ట్ షాపుల ద్వారా మద్యం 24 గంటలు అందుబాటులో ఉండడం వల్ల యువత తప్పుదోవ పడుతోం దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులే ఇలాంటి అఘాయిత్యాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బెల్ట్ షాపులను మూసివేసి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తండాలలో నాటు సారాను అణచివేసినట్లే డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నియంత్రణలో కూడా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పాలని ఆయన కోరారు.

# పురుగుల మందు తాగిన మహిళ
### 108 సహాయంతో ఆసుపత్రికి తరలింపు



**భీమదేవరపల్లి, (సింగిడి):** (హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిట్టల కవిత అనే మహిళ తమ వ్యవసాయ పొలం వద్ద క్రిమిసంహారిణి సేవించి అస్వస్థతకు గురైనట్లు సమాచారం.ఈ విషయం తెలిసిన వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, వేలేరు కేంద్రానికి చెందిన 108 సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈఎంటి దినేష్, పైలట్ దయాకర్ అత్యవసర వైద్య సిబ్బంది డా. కాశిరెడ్డి సలహా మేరకు బాధితురాలికి ప్రథమ చికిత్స అందించారు.దతర్వాత పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెరుగురాజన్నకుంట రక్షణకు చర్యలు తీసుకోవాలి: గ్రామస్థుడి విజ్ఞప్తి




**కోహెడ, (సింగిడి):** కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలో ఉన్న పెరుగురాజన్నకుంటను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన రాగుల సతీష్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నెం. 369లో సుమారు 29 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు ప్రస్తుతం ఆక్రమణల కారణంగా దాదాపు 9 ఎకరాలకు కుదించుకుపోయిందని తెలిపారు. కొంతమంది వ్యక్తులు చెరువు భూమిని ఆక్రమించి వ్యవసాయం నిర్వహిస్తున్నారని ఆరోపించారు.గతంలో రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి చెరువు హద్దులు నిర్ణయించి ఆక్రమణదారులను గుర్తించినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.అదేవిధంగా, గ్రామానికి చెందిన పెరుగు సురేందర్ రెడ్డి సుమారు 10 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి చేపల చెరువులు, మామిడి తోటలు ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపించారు. అలాగే సర్వే నెం. 400/9లో ఆయన తండ్రి పెరుగు గాల్ రెడ్డి భూమి తోటపల్లి రిజర్వాయర్ కాలువలో భాగంగా వెళ్లిపోవడంతో ప్రభుత్వం నుంచి రూ.7,35,000 పరిహారం పొందినప్పటికీ, అదే భూమిని తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేసి గత పదేళ్లుగా రైతుబంధు సాయం పొందుతున్నారని వినతిపత్రంలో వెల్లడించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మోసం చేసిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతుబంధు కింద పొందిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని ఆయన కోరారు. అలాగే ఆక్రమణకు గురైన పెరుగురాజన్నకుంటకు వెంటనే హద్దులు నిర్ణయించి, చెరువును రక్షించేలా చర్యలు తీసుకోవాలనీ తహశీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.

# రేషన్ షాపుల్లో అక్రమాలు చేస్తే కఠిన చర్యలు
### జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద





**చెగుంట, (సింగిడి):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం లోని ఇస్లాంపూర్ గ్రామం లో, గల చింతల వెంకట నర్సయ్య గౌడ్ కి, చెందిన రేషన్ షాప్ నెంబర్, 1743006 పై విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ టీం-2, హైదరబాద్ వారు , జిల్లా పౌర సరఫరా అధికారులు, బుధవారం15.04.2026 నాడు సంయుక్తంగా తనికిలు నిర్వహించారు. ఈ తనికి లలో రేషన్ షాప్ ఉండవలసిన, బియ్యం కంటే 12.68 క్వింటాల బియ్యం, అధికంగా ఉన్నట్లు అధికారులు, గుర్తించారు. దీనిపై సంబదిత డీలర్ పై ఈసీ, ఏ సిటీ,-1955 నిబందనల ప్రకారం 6-ఎ కేసు నమోదు, చేయడం జరిగింది. తదుపరి రేషన్ కార్డు లబ్దిదారులకు, ప్రభుత్వ రేషన్, బియ్యం పంపిణి లో ఎటువంటి ఆటంకం కలగకుండా, ఉండడానికి, రేషన్ షాప్, 1743006 ను, తూప్రాన్ మండలం దాతార్పల్లి కి, చెందినా, రేషన్ డీలర్, మేకల ప్రవీణ్ కుమార్ కి, (1743008) అదనపు బాధ్యతలు ఇవ్వడం జరిగింది. అదే విదంగా రేషన్ షాప్ డీలర్లు బావిష్యతులో ఎలాంటి అక్రమాలకు, పాల్పడిన వారిపై చట్టపరమైన, చర్యలు, తిస్కోనబడతాయని, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద హెచ్చరించారు.

# గ్రామీణ యువత ఆర్థిక పరిస్థితులు అడ్డు
### కాకూడదనే అందరికి ఉచిత కోచింగ్ సెంటర్లు
### గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా
### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉచిత ఎస్ఐ కానిస్టేబుల్ శిక్షణ తరగతులు ప్రారంభం



**కల్వకుర్తి(సింగిడి):** కడ్తల్ మండలం, కర్కల్ పహాడ్ గ్రామంలో మొదటి ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు కడ్తల్ సీఐ గంగాధర్ మరియు ఎస్సై వరప్రసాద్ హాజరై ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. త్వరలోనే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు, ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో ప్రతిభావంతులైన యువత, ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేక తమ కలలను మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు,కోచింగ్ ఫీజులుహాస్టల్ ఖర్చులు, ప్రయాణ వ్యయాలు ఇవన్నీ భరించలేక చాలా మంది యువత తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని,అలాంటి నిరుపేద యువతకు అండగా నిలవడానికే ఈ ఉచిత కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు,డబ్బులేక చదువు ఆగిపోవడం అనేది ఒక కుటుంబానికే కాదు సమాజానికే నష్టం అని పేర్కొంటూ గ్రామాల్లోనే నాణ్యమైన కోచింగ్ అందాలి,పేద విద్యార్థులు కూడా పెద్ద లక్ష్యాలు సాధించాలిఅవకాశాలు అందరికీ సమానంగా ఉండాలి,అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని,ఈ కార్యక్రమాన్ని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండానియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తరించి,ప్రతి గ్రామీణ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు,దీంతో ఇకపై పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల దగ్గరలోనే నాణ్యమైన కోచింగ్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడ్తల్ సీఐ గంగాధర్ ఎస్సై వరప్రసాద్ మాట్లాడుతూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామీణ యువత సమస్యలను అర్థం చేసుకుని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయమని,గ్రామీణ నిరుపేద యువతకు నిజమైన మార్గదర్శకంగా నిలుస్తున్నారని కొనియాడారు,సరైన దిశలో కృషి చేస్తే గ్రామీణ యువత కూడా పోలీస్ శాఖలో ఉన్నత స్థానాలు సాధించగలరని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేస్తూసుంకిరెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు. స్థానిక యువత మాట్లాడుతూ డబ్బులేక కోచింగ్ తీసుకోలేకపోతున్న మా లాంటి నిరుద్యోగ యువతకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఒక గొప్ప వరంగా మారాయి అని తెలిపారు. సుంకిరెడ్డి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి,ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,స్థానిక సర్పంచ్ తేజీ రామ్ తో పాటు పరిసర గ్రామాల సర్పంచ్ లురామ్ చందర్,అమర్ సింగ్,చిట్టి రమేష్ నాయక్, దాస్ నాయక్, రమేష్ నాయక్, వార్డు సభ్యులు , విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వ, బిక్షు, లతో పాటు స్థానిక నాయకులు, యువత, జలాల్,సురేందర్, మహేష్, జహంగీర్, రఘు,లింగం,మల్లేష్ నాయక్, నాగేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
12-7-2026

## పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం.

### శాసనసభ్యులు కాలే యాదయ్య.
### దుద్దాగులో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం





**చేవెళ్ల (సింగిడి):** పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు..బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన గూడెం చంద్రకళ, ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న శేఖర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...పేదల గృహ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామనిచెప్పారు. అంతేకాకుండా,పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే సొంత ఇల్లు అత్యవసరమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెంటయ్య గౌడ్,చేవెళ్ల మండల నాయకులు, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పడాల ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ న్యాలట బుచ్చయ్య,సింగప్పగూడెం,సర్పంచ్ రవి,తల్లారం దుద్దాగు.ఉప సర్పంచ్ మొహమ్మద్ నవాజ్ వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

### మక్క కొనుగోలు కేంద్రాలు
## ప్రారంభించి తుకం మరిచారు
### మాజీ పిఏసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి



**మల్లాపూర్, (సింగిడి):** మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తుకం మరిచారని మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చిట్టాపూర్ నేరెళ్ల మోహన్ రెడ్డి జిల్లా మార్క్ పెడ్ ఎండికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతులు గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్న వారిని పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. మార్క్ పెడ్ ఎండి కి మక్కల తూకం వెంటనే ప్రారంభించాలని వినతి పత్రం అందజేయడంతో సానుకూలంగా స్పందించరనీ గురువారం రోజున మార్కెట్ లో తూకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దాదాపు నెల రోజులుగా మక్కలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందుల గురయ్యారని, రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం దృష్టి సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మోహన్ రెడ్డి, సురుకంటి అంజిరెడ్డి, రోడ్డ మహేష్ యాదవ్, మోహన్ రెడ్డి, హనుమాన్లు, లింగంపల్లి వంశీ, సంజీవరెడ్డి, గంగారెడ్డి, లింగంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటో యునియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బుగ్గారం,(సింగిడి):** జగిత్యాల జిల్లా బుగ్గారం శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులు గా కప్పల లచ్చయ్య , ఉపాధ్యక్షులు గా మసర్తి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పోగుల తిరుపతి, సలహాదారులు బొద్దుల శివకుమార్, కేతి రాజన్న, డ్రైవర్లు నక్క చంద్రమౌళి, బి పోషన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని శాలువా లతోని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు ఎన్ తిరుపతి, చుక్క శంకరయ్య , కప్పల రెడ్డి, పి రెడ్డి , పి రాజన్న, చుక్క కొమురయ్య, రెబ్బ ప్రశాంత్, పి రాజు, నక్క భీమయ్య, టీ నారాయణ , సుంకం గంగారెడ్డి, ఎం పోషమల్లు, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పట్టణ కార్యవర్గాన్ని ప్రకటించిన
## పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు



**జమ్మికుంట, (సింగిడి):** జిల్లా సంఘటన పర్వ్ లో భాగంగా జమ్మికుంట పట్టణ కార్యవర్గ జాబితాను కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు పట్టణ బిజెపి కార్యవర్గాన్ని ప్రకటించారు. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా గర్రెపల్లి నిరూప రాణి, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, ప్రధాన కార్యదర్శులుగా కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, కార్యదర్శులుగా రాకేష్ ఠాకూర్, ఆకుల తిరుపతి, వాల్లాల సతీష్ బాబు, రాయబారపు సురేష్, కోశాధికారి గా కొండ్లె నగేష్, మరో 34 మందిని పట్టణ కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మాపై నమ్మకంతో పట్టణ కమిటీలో మాకు అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్న, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీనగర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు .. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు





**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలం మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సినిమా పాటలతో పాటు మన తెలంగాణ మట్టి వాసనను, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద గేయాలకు విద్యార్థులు అద్భుతమైన నృత్యాలతో అలరించారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వేడుకలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక పఠనమే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను మరియు కళాత్మక నైపుణ్యాలను వెలికితీయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ, ఉన్నతమైన ఆశయాలను కలిగి ఉంటేనే విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటారని, దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని ఆకాంక్షించారు. చదువుతో పాటు ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, అది వారి కెరీర్‌కు ఎంతో దోహదపడుతుందని ఉపాధ్యాయులు వివరించారు. ఈ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణాదేవి నేతృత్వంలో ఉపాధ్యాయులు సునీత, సంతోషిణి, రాశి విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా అండగా నిలిచే దాతలు జనగామ నారాయణరావు, కమలాకర్ రావు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. వీరితో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంచాల రేణుక, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానంతో ఈ వార్షికోత్సవ సంబరాలు స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

## బిడిఎల్ భానుర్ సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో అగ్నిమాపక సేవా దినోత్సవ వేడుకలు





**చేవెళ్ళ (సింగిడి):** బిడిఎల్ భానుర్ సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిడిఎల్ భానుర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్. కిషన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అసిస్టెంట్ కమాండెంట్/ఫైర్ శ్రీ అర్షద్ అలీ ఖాన్ ముఖ్య అతిథికి మరియు హాజరైన ఇతర ప్రముఖులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో, 1944 సంవత్సరంలో బాంబే డాక్‌యార్డ్‌లో ఆ తర్వాతి సంవత్సరాలలో జరి గిన అగ్నిప్రమాదాలలో మరణించిన అగ్నిమాపక సిబ్బందికి షహీద్ స్మారక్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. అనంతరం, అక్కడికి వచ్చిన ఇతర అధికారులు మరియు ప్లాంట్ ఉద్యోగులు కూడా పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, 14 ఏప్రిల్ 2026 నుండి 14 ఏప్రిల్ 2026 వరకు గల అగ్నిమాపక నివేదికను యూనిట్ కమాండర్ డిప్యూటీ కమాండెంట్ శ్రీ సి. శ్రీరామ్ తేజస్వి సమర్పించారు. బిడిఎల్ భానుర్ సిఐఎస్ఎఫ్ యూనిట్ యొక్క ఫైర్ వింగ్, నేడు ప్రారంభించబడుతున్న అగ్నిమాపక సేవా వారోత్సవాలను నిర్వహిస్తోంది.తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, ప్లాంట్ ఉద్యోగులు, సాధారణ పౌరులు మరియు ఇతరులకు అగ్ని భద్రతపై అవగాహన కల్పించడమే అగ్నిమాపక సేవా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గతంలో జరిగిన వివిధ రకాల అగ్ని ప్రమాదాలను వివరిస్తూ, అగ్ని భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలను మన ఆచరణాత్మక జీవితాలలో అలవర్చుకున్నప్పుడే అగ్నిమాపక సిబ్బందికి నిజమైన నివాళి అర్పించగలమని ఆయన అన్నారు. అటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేలా లేదా వాటి సంఖ్య తగ్గేలా మనం చర్యలు తీసుకోవాలి. ఈ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా, భానుర్‌లోని బీడీఎల్ సీఐఎస్ఎఫ్ యూనిట్ అగ్ని భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన తెలియజేశారు. భానుర్‌లోని బీడీఎల్ సీఐఎస్ఎఫ్ యూనిట్ యొక్క ఫైర్ వింగ్, బీడీఎల్ భానుర్‌లోని డీఏవీ పాఠశాల, ఎద్దుమైలారంలోని పీఎంకేవీ ఓడీఎఫ్ పాఠశాల మరియు భానుర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది పిల్లల కోసం వివిధ పోటీలతో పాటు ప్రథమ చికిత్స మరియు అగ్నిమాపక శిక్షణను నిర్వహిస్తోంది. ఇంకా బీడీఎల్ ఆసుపత్రి, ప్లాంట్ సిబ్బంది, ఉద్యోగులు మరియు కార్మికులు, సీఐఎస్ఎఫ్ భద్రతా విభాగం దళ సభ్యులు మరియు సీఐఎస్ఎఫ్, బీడీఎల్‌కు చెందిన మహిళా గృహిణుల కోసం కూడా ఈ శిక్షణలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వారి ఇంటి భద్రత గురించి, అగ్ని ప్రమాదాలకు గల కారణాల గురించి మరియు వాటిని వారి సొంత స్థాయిలో ఎలా ఆర్పివేయాలో సమాచారం ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీడీఎల్ భానుర్ సైట్ కార్యనిర్వాహక సంచాలకుడు శ్రీ ఎల్. కిషన్, తన ప్రసంగంలో సి ఐ ఎస్ ఎఫ్ అగ్నిమాపక విభాగం ఫైర్ వింగ్ పనితీరును అభినందించారు మరియు ఆ విభాగంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సి ఐ ఎస్ ఎఫ్ కు అవసరమైన అన్ని ఆధునిక మరియు అత్యాధునిక అగ్నిమాపక పరికరాలను బి.డి.ఎల్. భానుర్ యాజమాన్యం సమకూరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం చివరలో, తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి హాజరైన ప్రముఖులకు కృతజ్ఞతా వందనాలు సమర్పించారు.

### దుండ్ర సుమన్‌కు
## 'దళిత రత్న' పురస్కారం
### గాంధీనగర్ సర్పంచ్ పోలు



**సంపత్ అభినందనలు**
**హుస్నాబాద్, (సింగిడి):** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన యువకుడు దుండ్ర సుమన్ ప్రతిష్టాత్మకమైన "దళిత రత్న" పురస్కారాన్ని అందుకోవడం పట్ల గాంధీనగర్ గ్రామ సర్పంచ్ పోలు సంపత్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకల సందర్భంగా సుమన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అతనికి ఈ అవార్డును ప్రదానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దుండ్ర సుమన్ చిన్న వయసులోనే బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, గ్రామ అభివృద్ధిలో మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన వ్యక్తికి ఇలాంటి ఉన్నతమైన పురస్కారం దక్కడం గ్రామ ప్రజలందరికీ గర్వకారణమని సర్పంచ్ కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సుమన్ చేస్తున్న కృషికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో సుమన్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, తన సేవా గుణంతో గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ పోలు సంపత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మరియు పలువురు నాయకులు పాల్గొని దుండ్ర సుమన్‌కు తమ అభినందనలు తెలియజేశారు.

## అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థుల అద్భుత ఫలితాలు

### జిల్లా స్థాయిలో రికార్డు మార్కులతో సరికొత్త చరిత్ర... అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి




**కరీంనగర్, (సింగిడి):** వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సరైన ప్రణాళికలు, నాణ్యమైన బోధనతో విద్యార్థులు విశిష్ట ఫలితాలు సాధించగలరని తెలిపారు. తాజాగా విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.మొత్తం 103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450కు పైగా మార్కులు సాధించి జిల్లా స్థాయిలో కొత్త రికార్డు సృష్టించారు. సానీక 494 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఆదిత్య 492 మార్కులు సాధించాడు. ఎం. శ్రీహిత, వో. హర్ష, ఏ.




శ్రీనిత తలా 490 మార్కులు, కే. ఓం కార్తికేయ, కె. అస్మిత, కే. అభిజ్ఞ 488 మార్కులు సాధించారు. ఇతర విద్యార్థులు కూడా 487 నుంచి 483 మధ్యలో ఉన్న ఉన్నత మార్కులు సాధించి ప్రతిభ చాటారు. పలు విషయాల్లో విద్యార్థులు శాతం మార్కులు పొందడం విశేషం.అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రారంభం నుంచి సీబీఎస్ఈలో ప్రాధాన్యత సాధిస్తూ, విద్యార్థుల విజయాలకు దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ జేఏసీ నాయకులు

### ఏప్రిల్ 17న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ ధర్నాకు అనుమతి.. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, (సింగిడి):**
స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా ను ఉద్యోగ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ 17న మధ్యాహ్నం 1 గంటకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించనున్న ధర్నాకు అనుమతి పొందారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వ్యక్తిగత సమస్యల కోసం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ సక్రమంగా నడవడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, విపత్తులు, ఆరోగ్య అత్యవసరాలు, శాంతిభద్రతలు, నీటి సరఫరా, పరిశుభ్రత, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలులో వారు ప్రధాన భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు.అయితే డీఏ, వార్షిక వృద్ధులు, వేతన సవరణ, సీనియార్టీ ఆధారిత పదోన్నతులు వంటి హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి ఉద్యోగుల హక్కులేనని స్పష్టం చేశారు. ఉద్యోగుల వేతనాల్లో 15 శాతం మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ, వృద్ధులకు ఆర్థిక సహాయం మాత్రమే సరిపోదని, వారికి ప్రత్యక్ష సంరక్షణ అవసరమని అన్నారు. బదిలీల కారణంగా కుటుంబాల నుండి దూరమవుతున్న ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వృద్ధ తల్లిదండ్రులు ఉన్నవారిని స్వస్థల జిల్లాల్లోనే కొనసాగించేలా సడలింపులు ఇవ్వాలని కోరారు.
అదేవిధంగా, దీర్ఘకాలం సేవలందించిన విరమణ పొందిన ఉద్యోగులు తమ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి బలంగా ఉంటే ప్రభుత్వం బలంగా ఉంటుంది, ప్రభుత్వం బలంగా ఉంటే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుంది" అని పేర్కొంటూ, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### నారీశక్తితో నవభారత నిర్మాణం
## మహిళా రిజర్వేషన్ బిల్లుకు స్వాగతం
### స్కూటీ ర్యాలీ ద్వారా మహిళా శక్తి ప్రదర్శన: బిజెపి మహిళా మోర్చా



**కరీంనగర్, (సింగిడి):**
దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీశక్తి వందన్ అధినియాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తెలిపారు. ఈ చట్టం మహిళలకు ఒక అపూర్వ కానుకగా నిలిచి, నవభారత నిర్మాణానికి దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఏప్రిల్ 16న పార్లమెంట్ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని పురస్కరించుకుని, కరీంనగర్‌లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా మార్క్ ఫెడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నగర మేయర్ కోలగని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం మహిళల సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని, చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమం లో రమణారెడ్డి,సాయిని మల్లేశం, గుజ్జ శ్రీనివాసరావు, శశిధర్, బీజేవైఎం సంపత్, గుగ్గిళ్ళ రమేష్, సత్యనారాయణ రెడ్డి, సోమిరెడ్డి వేణు,, సునీత, స్వప్న, లావణ్య రెడ్డి, చైతన్య,, నరేడ్ల ప్రవీణ్ చంద్ర,, బండారి వేణు, చంద్రిక, వివిధ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వద్దు... తహసిల్దార్‌కు వినతి

### జేఏసీ మద్దతుగా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో.
### మండలంలోని 20 గ్రాముల ఉపసర్పంచులు అందరూ డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతులు.



**హుజురాబాద్ , (సింగిడి):** హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గత24 రోజులుగా వేస్ట్ టు ఎనర్జీ పవర్ రైట్ నిర్మాణ రద్దు కొరకై నిరవధిక దీక్ష కొనసాగిస్తున్న అఖిలపక్ష జేఏసీ మద్దతుగా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలోని 20 గ్రాముల ఉపసర్పంచులు అందరూ వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ రద్దు కొరకై మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఒక్కరోజు దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ మాట్లాడుతూ, వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంతవరకు మేమంతా ఉప సర్పంచ్ గా ఉప సర్పంచ్ల అందరు మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు ఏక స్తులమై మా వంతు కృషిగా ప్రభుత్వానికి శాంతియుతంగా పై అధికారులకు ఈ జటిలమైన సమస్యని తెలిపి డంపింగ్ యార్డ్ రద్దయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపుతున్నాము. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపు తున్నాము. అలాగే మద్దతుగా మండలంలోని ఉప సర్పంచులు మంద సతీష్, శనిగరపు ఐలయ్య, గీసిడి శైలజామా, మహేందర్ రెడ్డి, బండి రాజు, బండి నరేష్, జనగామ రాజేశ్వరరావు, ఇప్పలపల్లి రామకృష్ణ, గిన్నారపు మహేందర్, బొల్లవేణి అజయ్, ఆవుల రాజకుమార్, నేరెళ్ల శ్రీనివాస్, జడల అశోక్ కుమార్, ఆవుల సంపత్, కాశిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, బిక్షపతి, జాలి బలరాం రెడ్డి, పంజాల రాజు, సుధాకర్ లతో పాటు అఖిల పక్ష జేఏసీ సభ్యులు జనార్ధన్, సందేల వెంకన్న, హనుమంత రావు, జైపాల్ రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, కాట్రపల్లి మాజీ సర్పంచ్ తొగరు బిక్షపతి, పాల్గొని మద్దతు తెలిపి స్థానిక తహసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.



# బట్వారా 1947 ట్రైలర్ విడుదల



బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

# డిఫరెంట్ లవ్ స్టోరీ..చెన్నై లవ్ స్టోరీపై నాగచైతన్య



తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య. కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా' అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు. కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.

# ప్యారడైజ్ స్పెషల్ సాంగ్ కోసం కీర్తి సురేశ్?

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్,కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోవద్దు

## అభిమానులకు అల్లు అర్జున్ సూచన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానులందరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు బన్నీ.

# హారర్ థ్రిల్లర్ '418' విడుదల వాయిదా





మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ '418' కోసం ఎదురుచూస్తున్న సినీ అభిమానులకు స్వల్ప నిరాశ ఎదురైంది. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన మైత్రీ మూవీ మేకర్స్, సినిమా విడుదలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. అయితే ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను మాత్రం వెల్లడించలేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని అభిమానులకు హామీ ఇచ్చింది. ప్రస్తుతం చిత్రబృందం విడుదల వాయిదాకు సంబంధించి ఎలాంటి అధికారిక కారణం చెప్పలేదు. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్, సాంకేతిక అంశాలు లేదా విడుదల ప్రణాళికలో మార్పుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. '418' ఒక ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార సామగ్రి సినిమాపై ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా సస్పెన్స్, భయానక అంశాలతో కథను తెరకెక్కిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కొత్త తరహా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణ దర్శకుడు ప్రశాంత్ నీల్ మద్దతు. ఆయన ఈ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉండటం వల్ల 418 పై ప్రారంభం నుంచే మంచి బజ్ ఏర్పడింది. ఆయన పేరు జత కావడంతో సినిమా స్థాయిపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తుండగా, వెంకీ జీజీ సంగీతం అందిస్తున్నారు. హారర్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను సమపాళ్లలో మేళవిస్తూ దర్శకుడు సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విడుదల వాయిదా పడినప్పటికీ, సినిమా విడుదలపై చిత్రబృందం పూర్తి నమ్మకంతో ఉంది. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది. దీంతో అభిమానులు ఇప్పుడు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### రిజర్వేషన్లపై తన పేరుతో

# తప్పుడు ప్రచారాలు

## వాటిని నమ్మవద్దని కోరిన నటి శిల్పాశెట్టి

రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకొచ్చింది. రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి తఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.



సినిమా సింగిడి
Cinma Singidi

బుధవారం
29-7-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737